కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 3, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



నిమజ్జన ప్రాంతాల పరిశీలన కలెక్టర్ పమేలా సత్పతి ..

2 లో..





# పకడ్బందీగా.. పంటల సర్వే

రైతుల సంక్షేమానికి ప్రభుత్వము వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది.

వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో తెలంగాణలో ఎక్కువ శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. భూమిని నమ్ముకున్న అన్నదాత ఆరుగాలం కష్టించి వివిధ పంటలు సాగు చేస్తూ వ్యవసాయ ఉత్పత్తుల పెంపుకు దోహదపడుతున్నాడు. అన్నదాత లేకపోతే అన్నం దొరకటం కష్టం. అన్నదాత ఆరోగ్యంగా ఉంటే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు అన్నదాత సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు.

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త

- జిల్లాలో ప్రారంభించిన అధికారులు
- అక్టోబర్ 25 నాటికి సర్వే పూర్తి చేసేలా చర్యలు
- నవంబర్ 5న తుది జాబితా విడుదల
- ముగిసిన రైతు బీమా పథక దరఖాస్తుల గడువు

2 లో..

## రహదారుల మరమ్మత్తుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి : సందీప్ కుమార్ ఝా

**వర్షాల పట్ల రైతులు, ప్రజలు, మత్స్యకారులు జాగ్రతగా ఉండాలి.. వరద ప్రవాహంతో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ లైన్‌ల పరిశీలన**

గంభీరావుపేట, ప్రభాతవార్త: వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారుల మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరా లను కలెక్టర్ మంగళవారం పరిశీలిం చారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు దెబ్బతిన్న రహదారిని ప్రత్యక్షంగా పరిశీలించారు.



2 లో..

### జాతీయ రహదారి భూసేకరణ

## సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా కేంద్రం నుంచి వెళ్తున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు.అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, భారత జాతీయ రహదారి సంస్థ ప్రాంతీయ అధికారి శివశంకర్, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకుడు నాగరాజు,రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్,రమేష్ బాబుతో కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం భూసేకరణ సమస్యలపై కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.




2లో

### చెరువులో లోతైన

## ప్రమాద తవ్వకాలు

**వినాయక నిమజ్జన దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలి**
**పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు**

2 లో..



చిగురుమామిడి, ప్రభాత వార్త :చిగురుమామిడి మండలం లోని సుందరగిరి గ్రామ ఊర చెరువు ప్రమాదకరంగా మారింది. ఇష్టా రాజ్యంగా చెరువులో మట్టి తవ్వకాలు జరిపి అట్టి మట్టిని కమర్శియల్ గా వాడుకొని లోతైన, ప్రమాదకర గుంతలను చెరువులో అలానే వదిలేసి వెళ్లిపోయారు. వాస్తవానికి చెరువులో మట్టిని రైతులకు వ్యవసాయ పొలం పనుల నిమిత్తం వాడవల్సిన చెరువు మట్టిని రోడ్డు పనుల కోసం వ్యాపార పనులకు వాడుకున్నారు.

# పకడ్బందీగా పంటల సర్వే

### జిల్లాలో ప్రారంభించిన అధికారులు

### అక్టోబర్ 25 నాటికి సర్వే పూర్తి చేసేలా చర్యలు

### నవంబర్ 5న తుది జాబితా విడుదల

### ముగిసిన రైతు బీమా పథక దరఖాస్తుల గడువు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమానికి ప్రభుత్వము వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో తెలంగాణలో ఎక్కువ శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. భూమిని నమ్ముకున్న అన్నదాత ఆరుగాలం కష్టించి వివిధ పంటలు సాగు చేస్తూ వ్యవసాయ ఉత్పత్తుల పెంపుకు దోహదపడుతున్నాడు. అన్నదాత లేకపోతే అన్నం దొరకటం కష్టం. అన్నదాత ఆరోగ్యంగా ఉంటే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు అన్నదాత సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఈ క్రమంలోనే రుణాల మాఫీ, కొత్తగా స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందించడం, సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయడం, విత్తనాలు, ఎరువులు అందించడంతోపాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల అభివృద్ధికి ప్రభుత్వాలు పాటు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వము మరో అడుగు ముందుకు వేసి పంటల సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎంతమంది రైతులు ఉన్నారు, ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు సాగు చేశారు, తదితర అంశాలన్నీ సర్వేలో పరిశీలించి సర్వే నెంబర్ల వారీగా వివరాలను నమోదు చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో సోమవారము పంటల సర్వే కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయా గ్రామాలలో సర్వే ప్రారంభించారు. ఒక్కొక్క క్లస్టర్ లో 2000 ఎకరాల చొప్పున డిజిటల్ చేసి మిగిలినవి సాధారణ సర్వే చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక రూపొందించారు. అక్టోబర్ 25 నాటికి పంటల సర్వే పూర్తి చేసి అదే నెల 27న గ్రామపంచాయతీలలో వివరాలను ప్రదర్శిస్తారు. పంటల నమోదులో తప్పులు చోటు చేసుకుంటే మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం కూడా కల్పించారు. మార్పుల చేర్పుల అనంతరము పంటల సర్వేకు సంబంధించి తుది జాబితాను నవంబర్ 5 న విడుదల చేస్తారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నారు. ఇంతకుముందు చేసిన సర్వేలో పలు లోపాలు ఉండడంతో గుర్తించిన కేంద్ర ప్రభుత్వము డిజిటల్ సర్వే చేయాలని ఆదేశించింది. పంట చేతికి వచ్చిన తర్వాత ఉత్పత్తులను పరిశీలిస్తే తేడా వస్తుంది. దీంతో పకడ్బందీగా పంటల సర్వే చేయాలని కేంద్ర ప్రభుత్వము ఆదేశించటంతో రాష్ట్రంలో పంటల సర్వేకు శ్రీకారం చుట్టారు. డిజిటల్ సర్వేలో వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించాలి. ఈ క్రమంలో ఖచ్చితమైన రిపోర్టు అందుతుంది. అందుకు అనుగుణంగా ఉత్పత్తులను కూడా గుర్తించే అవకాశం కలుగుతుంది. క్షేత్రస్థాయిలో ఏఈవోలు పంటలను పరిశీలించినప్పుడు వాస్తవాలు తెలుస్తాయి.

ఖచ్చితమైన సమాచారాన్ని రాబట్టవచ్చు. అయితే కొన్ని గ్రామాలలో డిజిటల్ పంటల సర్వే చేయనున్నారు. మరికొన్ని గ్రామాలలో సాధారణ సర్వే గతంలో మాదిరిగానే చేస్తారు. ప్రతి క్లస్టర్ పరిధిలో 2 వేల ఎకరాలలో డిజిటల్ పంటల సర్వే చేపట్టాలి. క్లస్టర్ లో పురుష ఏఈవోలు రెండు వేల ఎకరాలు, మహిళా ఏఈఓ లు 18 వందల ఎకరాల్లో సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో పంటల సర్వే చేసేటప్పుడు వివరాల నమోదు తో పాటు ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలి. సర్వే నెంబర్ తో పాటు రైతు పేరు,ఆధార్ నెంబర్ ,మొబైల్ నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా రైతు ఎన్ని ఎకరాలలో పంటలు సాగు చేశారు వివరాలు సైతం రైతుల మొబైల్స్ కు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. పంటలు సాగు చేయకపోతే నో క్రాప్ అని నమోదు చేయాలి. ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుకున్న సమయంలోపే పంటల సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ సర్వేతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రతి రైతు తమ పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ సిబ్బంది కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా రైతుల సంక్షేమ కార్యక్రమంలో భాగంగా రైతు బీమా పథకానికి దరఖాస్తుల గడువు ముగిసింది. ఈ మధ్యకాలంలో పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నవారు పదకంలో చేరని వారు, 19 సంవత్సరాల వయస్సు నిండిన వారు సవరణల నిమిత్తం దరఖాస్తు చేసుకునేందుకు గత నెల 13వ వరకు అవకాశం ఇచ్చారు. దరఖాస్తులను అదే నెల 14 వరకు వ్యవసాయ సిబ్బంది ఆన్లైన్ ద్వారా ప్రభుత్వానికి పంపారు. 59 సంవత్సరాలు నిండిన వారిని పథకము నుంచి తొలగించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి సంవత్సరం పాటు రైతులకు రైతు బీమా పథకం వర్తిస్తుంది. పథకంలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. రైతులను చైతన్యపరిచారు. ఈ పథకంలో నమోదైన రైతుల ప్రీమియమును రాష్ట్ర ప్రభుత్వమే జీవిత బీమా సంస్థకు చెల్లిస్తుంది. పథకంలో నమోదయి ఏ కారణంతో అయినా రైతు మృతి చెందితే కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా పరిహారం చెల్లిస్తారు. రైతు బీమా కూడా రైతు కుటుం బాలకు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తుంది.



## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

### కలెక్టర్ పమేలా సత్పతి .. నిమజ్జన ప్రాంతాల పరిశీలన

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జన ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి గణేష్ నిమజ్జన ప్రాంతాలైన మానకొండూర్ చెరువు, కొత్తపల్లి చెరువు,చింతకుంట కెనాల్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5న నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.నిమజ్జన ప్రాంతాల్లో భారీకేడ్లు ఏర్పాటు చేయాలని,తగిన సామర్థ్యంతో ఉన్న క్రేన్లు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన మరమ్మతులు తక్షణం చేసేందుకు నిపుణులను అందుబాటులో ఉంచాలన్నారు. చెరువులో బోట్లను, ఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో శానిటే షన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం,ఏర్పాట్లు ఉండే లా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక, పోలీసు,మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. అనంతరంపోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడు తూ గణేష్ నిమర్జనం నేపథ్యంలో నగరంలో,నిమజ్జన ప్రాంతాల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుం డా దారి మళ్లింపు, వన్ వే వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరిగేలా అధికారుల కు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్, సిపి నిమజ్జన ప్రాంతాలను,చెరువు పరిసరాలను డ్రోన్ సాయంతో పర్యవేక్షిం చారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్,వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి నాయకుడు రాధాకృష్ణారెడ్డి రమేష్ విద్యాసాగర్,శ్రీహరి,తదితరులు పాల్గొన్నారు.


### చెరువులో లోతైన

## ప్రమాద తవ్వకాలు

### వినాయక నిమజ్జన దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలి

### పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు

చిగురుమామిడి, ప్రభాత వార్త :చిగురుమామిడి మండలం లోని సుందరగిరి గ్రామ ఊర చెరువు ప్రమాదకరంగా మారింది. ఇష్టా రాజ్యంగా చెరువులో మట్టి తవ్వకాలు జరిపి అట్టి మట్టిని కమర్శియల్ గా వాడుకొని లోతైన, ప్రమాదకర గుంతలను చెరువులో అలానే వదిలేసి వెళ్లిపోయారు. వాస్తవానికి చెరువులో మట్టిని రైతులకు వ్యవసాయ పొలం పనుల నిమిత్తం వాడవల్సిన చెరువు మట్టిని రోడ్డు పనుల కోసం వ్యాపార పనులకు వాడుకున్నారు. మొదటగా ప్రభుత్వ అనుమతులు లేకుండానే తవ్వకాలు జరిపితే సంబంధిత శాఖ అనుమతులు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసిన అనంతరం చెరువులో వేలాది ట్రిప్పుల చెరువు మట్టిని తీసుకొని లోతైన గుంతలను వదిలి వేసిన వైనాన్ని చూస్తే ఒళ్ళు జలదరిస్తుంది. చెరువు పరిసరాలు పరిశీలిస్తే మట్టి తీయడం వలన లోతు ఎక్కువగా ఉన్నదని, ప్రస్తుత వినాయక నిమజ్జనం దృష్ట్యా పిల్లలు, యువకులు చెరువు సమీపంలో వెళ్తే కచ్చితంగా జాగ్రత్తలు పాటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వ్యాపార తవ్వకాలతో ప్రమాదం పొంచి ఉన్నదని ప్రభాత వార్త హెచ్చరిస్తుంది. చెరువు లో ఎక్కడ, ఏ వైపు మట్టిని తీశారో గుర్తించి, అట్టి చోట తగిన ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని సుందరగిరి గ్రామస్థులు కోరుతున్నారు. చెరువులో దిగాలంటే కనీస జాగ్రత్తలు పాటించాల్సిందేనని, పిల్లలను చెరువులో దిగనివ్వకుండా తల్లిదండ్రులే రక్షి ంచుకునే పరిస్థితి దాపురించింది.



### జాతీయ రహదారి భూసేకరణ

## సమస్యలు పరిష్కరించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రం నుంచి వెళ్తున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు.అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ ్మ కిరణ్, భారత జాతీయ రహదారి సంస్థ ప్రాంతీయ అధికారి శివశంకర్, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకుడు నాగరాజు,రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్,రమేష్ బాబుతో కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం భూసేకరణ సమస్యలపై కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గ్రామాలు సర్వే నెంబర్ల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందిన పరిహారం, మార్కెట్ రేటు, భూమి అప్పగించకపోవడానికి కారణాలు వంటి వాటిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సేకరణకు సహకరించేలా చూడాలన్నారు. భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలని సూచించారు.అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు,నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.



## రహదారుల మరమ్మత్తుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### వర్షాల పట్ల రైతులు, ప్రజలు, మత్స్యకారులు జాగ్రతగా ఉండాలి

### వరద ప్రవాహంతో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ లైన్ ల పరిశీలన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారుల మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు



దెబ్బతిన్న రహదారిని ప్రత్యక్షంగా పరిశీలించారు. రహదారు లు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడా రు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు. రైతులు, ప్రజలు, మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద ఉధృతిని పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ లతోపాటు స్థానిక నాయకులు హమీద్, కొమిరిశెట్టి విజయ, పర్ష హనుమాన్లులతోపాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా రంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా**

**-విద్యా శాఖ మంత్రిని నియమించాలి**

**-పెండింగ్ ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్**



పెద్దపల్లి, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్ అన్నారు. పెండిరగ్ స్కాలర్ షిప్స్, ఫీజురియంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజురియంబర్స్ మెంట్ పెండిరగ్‌లో పెట్టడంతో విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే పెండిరగ్ ఫీజురియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి ఒక విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండిరగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ ఛార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని కట్టించాలని, బాలికల ఎస్సీ ఎస్ఎంఎస్ కాలేజ్, హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యుడు ఆదిత్య నాయకులు నరేష్, అభి, అక్షయ, శ్రావ్య, మానస తదితరులున్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ధర్నా సిగ్గు చేటు



గొల్లపల్లి, ప్రభాతవార్త :

కాళేశ్వరం ప్రాజెక్టు పై విచారణను సిబిఐకి అప్పగించదాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తీవ్ర అవినీతి జరిగిందని దానిపై ఎంక్వయిరీ చేయాలని ప్రభుత్వం సిబిఐకి అప్పగించింది దానిని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో ధర్నా నిర్వహించగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో అప్పుల పాలు చేశారని కమిషన్ల కోసం కక్కుర్తి పడి ప్రాజెక్టుకు సరైన అనుమతులు లేకుండానే నిర్మాణం చేశారన్నారు. ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని దానిపై సిబిఐకి అప్పగించగా గతంలో సిబిఐకి అప్పగించాలన్న వారే నేడు దానిపై కోర్టుకు వెళ్లారన్నారు. ఎమ్మెల్సీ కవిత కాళేశ్వరంలో భారీ కుంభకోణం జరిగిందని దానికి కారణం మాజీ మంత్రి హరీష్ రావు, రాజ్యసభ సభ్యుడు సంతోష రావు అని చెప్పడంతో విషయాన్ని తప్పుదోవ పట్టించడానికి బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీమ సంతోష్,నాయకులు గురిజేల బుచ్చిరెడ్డి,పురంశెట్టి గౌతం,తాడూరి సత్యనారాయణ,దాసరి తిరుపతి గౌడ్,కాసారపు ప్రవీణ్,కొండ్ర గంగరెడ్డి,తడగొండ విజయ్,కట్ట లక్ష్మణ్,కాస గంగాధర్ ,నేరెళ్ల మహేష్,నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై అబద్ధ ప్రచారం

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి**



పెగడపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ కావాలనే కాళేశ్వరం ప్రాజెక్టు పై అబద్ధ ప్రచారం, విష ప్రచారం చేస్తుందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. పెగడపల్లి మండల కేంద్రంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పక్షాన పని చేశారని కానీ కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం చేసి కేసును సిబిఐకి అప్పగించినందుకు నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, గాజుల గంగాధర్ మాదారపు కర్ణాకర్ రావు,, నగవత్ తిరుపతి నాయక్, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, తీర్మాని నరసింహారెడ్డి, ఉమ్మెత్తుల భాస్కర్ రెడ్డి, బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఉప్పులంచ లక్ష్మణ్, ఎండి జానీ పాష, బొమ్మన స్వామి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, పలుమార్ విజయ్ యాదవ్, మడిగల తిరుపతి, కాసెట్టి వీరేశం, నాగుల రాజశేఖర్ గౌడ్, బోగ లక్ష్మీ ్మనారాయణ, జేరిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదానాలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని అంకూస్ పల్లి తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గణేశ్ నీ ఉత్సవం కమిటి ఆధ్వర్యంలో నవరాత్రులలో భాగంగా ఆయా మండపాల వద్ద గ్రామస్థులకు మహా అన్నదానం నిర్వహించారు. కాగా అంకూస్ పల్లిలో జరిగిన అన్నదాన కార్యములో సుమారు వేయిమంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య, నీలకుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈఓ



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను క్యాంప్ కార్యాలయంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎల్. రమాదేవి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్‌కు స్వామివారి కండువా, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈఓకు ప్రభుత్వ విప్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ అభివృద్ధి, వివిధ కార్యక్రమాలకు సంబంధించి భక్తుల సౌకర్యాలను మెరుగు పరచడానికి చర్చించారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల తన చిత్తశుద్ధిని ప్రభుత్వ విప్ వ్యక్త పరిచారు.

## బిజెపి వినాయకుని మండపం వద్ద గణపతి హోమం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడలోని పాత ఆంధ్రాబ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద మంగళవారం హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలూ బిజెపి ఆధ్వర్యంలో గణపతిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతిసారి ఎంతో భక్తి శ్రద్ధలతో అన్నదానం, ప్రత్యేక పూజలు, హోమం జరిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లికార్జున్, గోపు బాలరాజు, నామాల శేఖర్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడి మహిళ మృతి

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని రంగసాగర్ గ్రామంలో బైక్ పై వెళ్తుండగా అదుపుతప్పి బైక్ రోడ్డుపై పడి మహిళా మృతి చెందిన సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే గొండు గూడెం (మంగెల) గ్రామానికి చెందిన 37 సంవత్సరాలు గల మహిళ చాకటి అన్నపూర్ణ భర్త చిత్రు, అను ఆమె మేట్ పల్లి గురుకుల హాస్టల్ లో చదువుతున్న తన చిన్న కొడుకు జ్వరం వచ్చిందని తెలియడంతో అతన్ని హాస్పిటల్లో చూపించడం కోసమని వారి దూరపు బంధువైన తొడుసం జాన్సన్ తో కలిసి అతని పల్సర్ బైక్ పైన మెట్ పల్లి గురుకుల హాస్టల్ కు బయలుదేరి వెళ్తున్న సమయంలో మంగళవారం రోజు 10:30 గంటల సమయంలో రంగసాగర్ గ్రామ శివారులో రోడ్డు మార్గం సరిగా లేని ప్రదేశంలో వేగంగా వెళ్తున్న పల్సర్ బైక్ అదుపు తప్పి బండి రోడ్డుపై పడడంతో వెనకాల కూర్చున్న మృతురాలు తలకి బలమైన రక్త గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందిందని మృతురాలి భర్త చాకటీ చిత్రు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.ఐ రాజు తెలిపారు.

## అప్రమత్తత..పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో ని వైద్య సిబ్బంది గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరంలో భాగంగా జ్వర సర్వే ,మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు.అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ముందస్తు అప్రమత్తత మరియు పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులను దూరం చేయొచ్చని తుంగూర్ గ్రామీణ వైద్య సిబ్బంది పేర్కొన్నారు.వాతావరణ మార్పులు అపరిశుభ్రతతో దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు,దోమ కాటుకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు,ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రం చేసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతను విధిగా పాటించాలన్నారు,కాచి చల్లార్చిన నీటిని తాగడం ఉత్తమం అని పేర్కొన్నారు. ఎవరికైనా జ్వర లక్షణాలు ఉన్నట్టయితే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని సూచించారు.అన్ని రకాల సేవలు అందించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సిబ్బంది వైద్యదికారులు , గ్రామం లో ఎమ్.ఏల్.హెచ్.పి వైద్యులు ప్రతిరోజు అందుబాటులో ఉన్నరనీ,ప్రస్తుతం వస్తున్న జ్వారాలు సీజనల్ జ్వరలు అని వర్షా బావ ప్రభావం వలన నీటి నిల్వలు ఏర్పడటం వలన దోమలు ఎక్కువగా వ్యాప్తి చెంది జ్వరానికి కారణమవుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా ఇంటి చుట్టు ప్రక్కల ఎక్కడ నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. తగు జాగ్రత్తలు పాటించడం తో పాటు జ్వరం రాగానే ఎవరు కూడ భయపడకుండా జ్వర లక్షణాలు కనబడగానే వైద్య సిబ్బందినీ సంప్రదించగలరని, అన్ని రకాల వైద్య సేవలు గ్రామంలో అందిస్తున్నామన్నారు.డెంగ్యూ , మలేరియా టెస్టులు కూడా అందుబాటులో ఉన్నాయని ఎక్కువ జ్వర లక్షణాలు ఉన్నవారికి తగిన రక్త పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరంతరం ఎం.ఎల్ ల్.హెచ్.పి వైద్యులు,ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రతిరోజు గ్రామంలో అందుబాటులో ఉంటున్నారని ప్రజలు జ్వరల గురించి ఎటువంటి భయందోలనలకు లోను కావద్దన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా జ్వరాలు రాకుండా ప్రజలు తమను తాము కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి.సుష్మా, ఏ.ఎన్.ఎమ్ ఇందిర,అరుణ మరియు ఆశలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ కుట్రలపై కోరుట్లలో బిఆర్ఎస్ పార్టీ నిరసన

**అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి**

కోరుట్ల, ప్రభాతవార్త : అపర భగీరథుడు కేసీఆర్ పై అక్రమ కేసులు పెట్టి,బీడు భూములను తడిపిన తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపించి..గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ చేస్తున్న కుట్రలకు నిరసనగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ మండలాల నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేసి మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నలుమూలలకు నీళ్లు ఇచ్చి ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ఆలోచన చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసిన కెసిఆర్ ని బద్నాం చేయాలని దురుద్దేశంతో చేస్తున్న ప్రయత్నం అని అన్నారు. రకరకాల కారణాలతో ఒక ఫేక్ కమీషనర్ కూడా ఏర్పాటు చేసి



బిజేపి,కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని,కెసిఆర్ నీ ఏదో రకంగా ఇబ్బంది పెట్టాలని మీ, దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును కేంద్రంగా చేసుకొని, తెలంగాణ ప్రజల యొక్క జీవనాధారం కాళేశ్వరం ప్రాజెక్టు, దీన్ని నిర్వీర్యం చేయాలనే ప్రయత్నం లో భాగంగానే,కాంగ్రెస్ ప్రభుత్వం గానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కంకణం కట్టుకోని పనిచేస్తున్నారన్నారు.ఈ కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు నిర్మాణం జరిగింది, ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఎన్ని లక్షల ఎకరాలకు, ఎంత మంది రైతులకు ప్రయోజనం జరిగింది అనే విషయాలు సభ లో వివరించడం జరిగిందని, ఘోష్ కమిషన్ అనేది సుంకే శుల కూలిపోతే రాదు, ఎస్ ఎల్ బి సి కూలిపోతే రాదు, పోలవరం ప్రాజెక్టు కూలిపోతే కమిషన్ రాదు,కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇంత పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టు లో రెండు పిల్లర్లు కుంగిపోతే,ఈ ప్రాజెక్టు నిర్మించిన ఎల్ అండ్ టి సంస్థనే 200 కోట్లతో రిపేర్ చేసే బాధ్యత తీసుకుంటామని చెప్పిన అనుమతి ఇవ్వకుండా, కావాలనే మభ్యపెట్టి,కాళేశ్వరం ప్రాజెక్టు విఫలం అని,పనికి రాదు అనే కుట్ర ఈ రేవంత్ రెడ్డి సర్కారు కక్ష సాధింపు చర్యలు దిగుతున్నాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజల కోసం నిర్మించిన ప్రాజెక్టుమీరు ఎన్ని కుట్రలు చేసినా చివరికి సత్యమే,ధర్మమే గెలుస్తుందని, ప్రజల కోర్టులో మాత్రం కాంగ్రెస్ బిజెపి పార్టీలకు కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న కుట్రల విషయంలో శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సాయద్ ఫహీమ్, కోరుట్ల మండలాలకు చెందిన పలువురు నాయకులు,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో గత ప్రభుత్వ అవినీతి బట్టబయలైంది

**కవిత వ్యాఖ్యలతో మరింత నిజమైంది**
**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**మేడిపల్లి మండల కేంద్రంలో 50 మందికి**
**కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేసిన విప్**

**మేడిపల్లి, ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్ట్ నివేదికతో గత ప్రభుత్వ అవినీతి బట్ట బయలైందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలో మేడిపల్లి, భిమారం మండలాల పరిధిలోని 50 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కాళేశ్వరంలో అవినీతి జరిగిందని కవిత ఒప్పుకుందని కానీ కవిత ఆనాడే హరీష్, సంతోష్ రావు అవినీతిపై కవిత ఎందుకు స్పందించలేదని అన్నారు..కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు హరీశ్ రావు, సంతోష్ రావేనా,బీఆర్ఎస్ ఉంటే ఎం? లేకుంటే ఎంత అనే దాకా కవిత వెళ్ళిందన్నారు.కవిత కుటుంబ కలహాలతో కాంగ్రెస్ పార్టీకి ఏం సంబంధం లేదని,హరీష్ అసెంబ్లీలో చెప్పింది నిజమా? కవిత ఈరోజు చెప్పింది నిజామా అని



ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి చెప్పిందే కవిత ఈరోజు చెప్పింది,హరీష్ రావు అక్రమాలను బయట పెట్టిందే రేవంత్ రెడ్డి అని అన్నారు.గత ప్రభుత్వం లాగా నియాతృత్వ పోకడలకు పోకుండా ప్రజా ప్రభుత్వంలో ప్రజలు చెప్పేది విని ముందుకు పోవడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి కృషి చేస్తుందన్నారు. అనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభం చేసి 2 లక్షల పరిమితి ఉంటే నేడు ప్రజా ప్రభుత్వంలో దానిని 10 లక్షలకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు... ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ప్రజలకు వారి వైద్య ఖర్చులను తిరిగి వారికి చెల్లించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు మన ప్రాంతంలో సుమారు 20 కొట్లు పై చిలుకు ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్వోసీ లను మంజూరి చేయడం జరిగిందని తెలిపారు.. మొన్నటి రోజున ర్నుద్రగి మండల కేంద్రానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చిన సందర్భంగా భిమారం మండల కేంద్రానికి ప్రభుత్వా భవనల నిర్మాణం చేపట్టాలని కోరగానే వెంటనే వారు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు..పలు వినాయక మండపాలను దర్శించు కున్న విప్‌భీమారం, మేడిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నెలకొల్పిన గణేష్ మండపలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. స్వామి వారి అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకొన్నారు

## ఏక్ పెడ్ మా కే నామ్‌ఖి కార్యక్రమం

భీమారం, ప్రభాతవార్త :




ఖఏక్ పెడ్ మా కే నామ్‌ఖి కార్యక్రమం రెండవ దశలో భాగంగా భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలోని విద్యార్థుల తల్లిదండ్రుల సంక్షంలో విద్యార్థులు ఒక్కొక్క మొక్కను నాటారు. తల్లుల గౌరవార్థం వ్యక్తులు ఒక చెట్టును నాటాలని ప్రోత్సహించే ఈ ప్రచారం, వ్యక్తిగత మరియు ప్రతీకాత్మక చర్యల ద్వారా పర్యావరణ స్పృహను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, అంజయ్య, రామన్, స్వప్న, శిరీష, ఝాన్సీ విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## మండల స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలు ప్రారంభించిన మండల విద్యాధికారి

**భీమారం, ప్రభాతవార్త :** భీమారం మండల స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలను మండల విద్యాధికారి యాళ్ళ మధుసూదన్ రెడ్డి మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గుండోజి వెంకటరమణ తో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారులు మంచి క్రమశిక్షణతో క్రీడా స్ఫూర్తితో ఆటల పాల్గొని జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో మండలానికి మంచి పేరు వచ్చేలా ప్రతిభ చూపించాలని ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే పోటీలను స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రేపు బుధవారం బాలికలకు సంబంధించిన క్రీడ పోటీలు జరగనున్నాయి. ఈ క్రీడా పోటీలు పాఠశాలల క్రీడా సమైక్య కార్యదర్శి పెసరి తిరుమలేశ్, కండ్లపల్లి కిషోర్, ముత్యాల ప్రశాంత్ లు నిర్వహించారు.






## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలం కేంద్రం లో టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ఆధ్వర్యం లో జరిగిన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుమ ఉమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసికాళేశ్వరం ప్రాజెక్ట్ నురేవంత్ రెడ్డి ప్రభుత్వం కెసిఆర్ పై అక్కస్సుతో పిసిగోష్ కమిషన్ (పి సి సి కమీషన్ )తో కాలేశ్వరం ప్రాజెక్టుపై దురుద్దేశ పరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించి అసెంబ్లీలో కెసిఆర్ గారి పై తప్పుడు నిందలు వేసి కాళేశ్వరం పై రేవంత్ రెడ్డి సిబిఐ ఎంక్వయిరీ ని కొరడాన్ని, రేవంత్ రెడ్డి గురువు మోసకారి చంద్రబాబు సూచనతో గోదావరి జిలాలను బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రకు కుట్రను నిరసిస్తూ ధర్నా చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ మకిలి దాసు, దేశవేని కృష్ణ, తాజా మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు గ్రామ శాఖ అధ్యక్షులు, మేడిపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తిరెడ్డి, అజిత్ రావు,కాచర్ల సురేష్, నాంచారి రాజేందర్, ఈర్నాల సంపత్ కుమార్, అదే లక్షిరాజం, రవీందర్ రావు రాజేశ్వర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యులు పూర్ణిమ ప్రభాకర్, డైరెక్టర్ రమేష్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కెర గంగాధర్, యూత్ నాయకులు వెంకటేష్, దూరిశెట్టి లక్ష్మణ్ అజీమ్, హైమద్ , సురేందర్ రావు, నారాయణ గౌడ్ , మల్లేష్, అర్జున్, భూమయ్య, ఆదిరెడ్డి, లోక జలపతి రెడ్డి, డబ్బా బాబు గౌడ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

భీమారం, ప్రభాతవార్త :




జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి, జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అంగడి ఆనందం సహకారంతో జిల్లా జగిత్యాల భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామం నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరానికి హాజరైన 75 మందిని టెక్నీషియన్ చింతల ప్రభాకర్ పరీక్షించి అందులో 40 మందికి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించడం జరిగింది. ఆపరేషన్ అవసరమైన 40 మందిని ఉచిత రవాణా ద్వారా ఆపరేషన్ నిమిత్తము రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించడం జరిగింది. వారికి రేపు ఉదయం ఆపరేషన్ నిర్వహించి మరుసటి రోజున వారి స్వస్థలానికి పంపించడం జరుగుతుందని అధ్యక్షులు లయన్ వడ్లగట్ట శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అంగడి ఆనందం మరియు ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల శ్రీహరి, జగిత్యాల లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్, తాటిపాముల వినోద్ కుమార్, దోపటి దేవదాస్, అనుమల్ల ప్రశాంత్, అనుమల్ల విలాస్, గుండేటి కమలాకర్, కాసారపు లక్షీ ్మనారాయణ గౌడ్ , గుండేటి వెంకటేష్ ద్యావనపెల్లి అభిలాష్, గుండేటి రవి, మరిపెల్లి శ్రీనివాస్, ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్‌కు నిరసనగా బిఆర్ఎస్ ధర్నా

వేములవాడ, ప్రభాతవార్త.



కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా వేములవాడలోని తెలంగాణ చౌక్‌లో వేములవాడ రూరల్ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. కాంగ్రెస్ పార్టీపై, ప్రభుత్వంపై వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి మాట్లాడుతూ కాళేశ్వరంపైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్రకి తీసుకెళ్లే కుట్ర చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ సీబీఐ మోడీ చేతిలో ఉంది అంటుంటే రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణను సిబిఐకి అప్పగించడం వెనుక పెద్ద కుట్ర నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సెలర్లు విజయ్, మారం కుమార్, చందు, గోలి మహేష్, నాయకులు గజ్జెల రమేష్, వాసాల శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

## వన మహోత్సవం లో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మొక్కలు నాటారు. పట్టణంలోని మార్కండేయ వీధి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని మనిషికి ఒక మొక్క అనే నినాదం తో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందని అన్నారు. అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనే పిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలని, అలా చేస్తే తెలంగాణ మొత్తం హరితవనంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, డి.ఈ సురేష్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి పొందిన యుపిఎస్ మాచనపల్లి విద్యార్థి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండల స్థాయిలో ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్(ఆర్ఏఏ) క్విజ్ పోటీలలో యుపిఎస్ మాచనపల్లి పాఠశాల 8వ తరగతి విద్యార్థి కాశవేన సాత్విక్ ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మంతెన హేమలత చేతుల మీదుగా విద్యార్థి బహుమతి అందుకున్నారు. యుపిఎస్ మాచనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వేణుమాధవ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.



## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్ఆర్

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానీయుడు వైఎస్ఆర్ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని తిప్పాపూర్ వద్ద కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతిని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వైఎస ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ సేవలు మరువలేనివని అన్నారు. ఈతరం యువత వారి ఆలోచన విధానాలను నేర్చుకోవాలని సూచించారు. ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం వైఎస్ఆర్‌దని అన్నారు. పేద ప్రజల కన్నీళ్లు తుడిచిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో గణపతి హోమం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అష్టలక్ష్మి ్మ సహిత శ్రీ లక్ష్మీ ్మనారాయణ స్వామి దేవాలయ ప్రాంతంలో గల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గణపతి హోమం నిర్వహించారు. గణపతి హోమం యొక్క ప్రధాన ప్రత్యేకత ప్రాధాన్యత గురించి అర్చకులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఏ పని ప్రారంభించినా విఘ్నాలు తొలగిపోయి విజయం సాధించడమే లక్ష్యంగా ఈ హోమాన్ని నిర్వహిస్తారని హిందువులు ఏ కార్యక్రమాన్ని ప్రారంభించినా మొదట విఘ్నేశ్వరుడిని పూజిస్తారని తెలిపారు. ఈ హోమం చేయడం వల్ల వ్యక్తిగత వృత్తిగత సమస్యలన్నీ తొలగిపోతాయని జాతకంలో గ్రహాల ప్రతికూల ప్రభావాలు తగ్గుతాయని నమ్ముతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాల గంగాధర్, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ స్టేట్ మీట్ లో సంగీత సత్తా

### - గోల్డ్, సిల్వర్ మెడల్స్ కైవసం

కమలాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ మోడల్ కళాశాలకు చెందిన ఎం. సంగీత అనే విద్యార్థిని ఆగస్టు 30, 31 తేదిలలో మహబూబ్ నగర్ లో జరిగిన అథ్లెటిక్స్ స్టేట్ మీట్ లో అద్భుతమైన ప్రతిభను కనబరిచింది. ఈ విద్యార్థిని ఎంపిసి సెకండ్ ఇయర్ చదువుతూ క్రీడలలో కూడా తన నైపుణ్యాన్ని చాటుకుంది. ఈ స్టేట్ మీట్ లో సంగీత హామర్ త్రోలో గోల్డ్ మెడల్ సాధించింది. అదే విధంగా జావెలిన్ త్రోలో సిల్వర్ మెడల్ కూడా కైవసం చేసుకుంది. ఈ రెండు అంశాలలో పతకాలు సాధించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనిత, ఉపాధ్యాయ బృందం, పిఈటి రాజు ఆమెను అభినందించారు.

## మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి

ధర్మపురి, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల్ని నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని జిల్లా విద్యాధికారి కె రాము జిల్లా అటవీశాఖ అధికారి రవి ప్రసాద్ లు అన్నారు. ఏక్ పేడ్ మా కే నామ్ పేరుతో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటడంతోపాటు సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మొక్కల్ని నాటకుంటే భవిష్యత్తులో ఆక్సిజన్ ను సైతం కొనుక్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మండల విద్యాధికారిని సీతాలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఎస్ జి ఎఫ్ గేమ్స్ కన్వీనర్ కవిత , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైయస్సార్‌కు ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖం రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని రైతులకు ఉచిత విద్యుత్, నిరుపేద కుటుంబాలకు ఆనారోగ్య చికిత్స కోసం ఆరోగ్యశ్రీ, యువతకు ఉన్నత చదువుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్, అత్యవసర పరిస్థితులలో 108 అంబులెన్స్ లాంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచాడన్నారు. దళితులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్, మాజీ సర్పంచులు సరసాని తిరుపతిరెడ్డి, శనిగరపు మల్లేశం, ఈర్నాల రాజేశ్వరరావు, పురం శెట్టి వెంకటేశం, గంగాధర్, మాజీ ఎంపిటిసి దాసరి తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కస్తూరి హరికిరణ్, వెంకటేష్ గౌడ్, శ్రీధర్, మార్కెట్ డైరెక్టర్లు తిరుపతి, జలంధర్, చాడ సత్తయ్య, కట్ట లక్ష ్మణరావు, ఫాక్స్ డైరెక్టర్ జలందర్, మండల యూత్ అధ్యక్షులు పురంశెట్టి గౌతం ,పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, నాయకులు తాడూరు సత్యనారాయణ, గురజాల బుచ్చిరెడ్డి, కాసరపు ప్రవీణ్, తడగొండ విజయ్, కొండ్ర గంగారెడ్డి, అనిల్ యాదవ్, దేవరకొండ శ్యామ్, సుద్దాల శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి, బొల్లారం, హను మాజీపేట, మల్లారం, జయవరం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా సంక్షేమాధికారి పి.లక్ష్మిరాజ్యం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య లక్ష్మి స్కీంలో పౌష్టికాహారం, గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందించే భోజనం నాణ్యతను పరిశీలించారు. చిన్నారులను పలకరించి, అభివృద్ధి నైపుణ్యాలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన ప్రీస్కూల్ విద్యను అందించేందుకు అంగన్‌వాడీ టీచర్లకు పలు సూచనలు చేశారు.

# బుగ్గారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ ధర్నా..రాస్తారోకో

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గాలిపెల్లి మహేష్ ఆధ్వర్యంలో నాయకులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ – తెలంగాణ రైతుల కలల ప్రాజెక్టు అయిన కాళేశ్వరం కాంగ్రెస్ కుట్రలతో దెబ్బతింటోందని, నీటి కొరతతో మళ్లీ తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడి, కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడటమే ప్రతి ఒక్కరి కర్తవ్యమని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ తప్పుదారిపట్టించే విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీర్నెని మల్లేశం, మూల శ్రీనివాస్ గౌడ్, కట్ట రాజేందర్, లీదీ రెహమాన్, పొన్నం సత్తన్న గౌడ్, దసర్తి పూర్ణచందర్, ఉరిమట్ల బుచ్చన్న, కోల రాజు, చిన్నమల్ల ప్రవీణ్, దోరగండ్ల జగన్, పాదం సత్తన్న, మంచాల శ్రీనివాస్, లింగం రెడ్డి, నన్నెపు విజయలక్ష్మి, పరమళ్ళ కొమరయ్య, చుక్క శ్రీనివాస్, కొమ్మినేని విజయ్, కల్లెం మోహన్, బంద్ర అంజి, తూటిచెర్ల.నరేష్, మంత్రి పెద్ద రమేష్, సుద్దాల ప్రశాంత్, మంత్రి నరేష్, దాసరి చంద్రయ్య, మసర్ది అశోక్, కోల్లూరి మహేందర్, మాదాసు రెడ్డి, కప్పల రాజన్న, చింతపండు చిన్న మల్లయ్య, తూటిచర్ల శంకర్, రైతులు తధితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘంలో సత్యనారాయణ వ్రతం



గొల్లపల్లి, ప్రభాతవార్త :

గణపతి నవరాత్రి ఉత్సవాలు మండల వ్యాప్తంగా ఘనంగా పూజా కార్యక్రమాలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో వినాయక మండపంలో సామూహిక సత్యనారాయణ వ్రతం ఏర్పాటు చేశారు. భక్తులకు గాజెంగి హనుమాన్లు దంపతులు అన్నదానం చేశారు. వైశ్య భవన్ లో ప్రత్యేకంగా అలంకరించిన 101 మంగళహారతులతో గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రంలోని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.మండలం లోని వివిధ మండపాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు ప్రత్యేక పూజలను ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలలో నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## ఓట్ చోర్ గద్దీ చోడ్ లో భాగంగా ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

ఓట్ చోర్ గద్దీ చోడ్ లో భాగంగా ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఓట్ల చేరితేనే మోడీ ప్రధానమంత్రి అయ్యారని ఓట్ల చోరీ గనుక జరగకుంటే ఆమాత్రం సీట్లు కూడా వచ్చేవి కావని పేర్కొన్నారు. రాబోయే ఎలక్షన్లో ప్రధాని ని గద్దె దించడమే దేశ ప్రజల లక్ష్యమని సూచించారు. మోడీకి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ,బిజెపి పార్టీ అక్రమంగా దేశంలో ఓట్ల దొంగతనం చేసి అధికారంలోకి వచ్చిందని తక్షణమే ప్రధానమంత్రి పదవికి నరేంద్ర మోడీ రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం,తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య, మైనార్టీ అధ్యక్షుడు ఎంఏ ముకిమ్, నాయకులు పూదరి నర్సాగౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మాధవరెడ్డి, జాకీర్, షేక్ మహమ్మద్, పుల్ల రాజా గౌడ్, బుర్ర మహేందర్,ఎల్లేష్, జాజాల రాజగోపాల్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నాపూర్ గణపతి నవరాత్రుల్లో భాగంగా కుంకుమ పూజలు



బుగ్గారం ప్రభాతవార్త:

బుగ్గారం మండల ప్రజల బాగుండాలని ప్రత్యేక పూజలు వేముల సుభాష్ బుగ్గారం ప్రభాతవార్త 2జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో కేపీ రైజింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి నవరాత్రులలో భాగంగా మహిళలు కుంకుమ పూజలు చేశారుపెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు ఒకేరకమైన చీరలు ధరించి అత్యంత భక్తి శ్రద్ధాలతో గణపతికి 6 వ రోజు మంగళవారం కుంకుమ పూజలు నిర్వహించారుబుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్లు హాజరై గణపతికి ప్రత్యేక పూజలు జరిపించారు అర్చకులు పొలాస మదన్ గోత్ర నామాధులతో అర్చన చేసి ఆశీర్వదించగా వారిని స్థానిక నాయకులు గట్టు గంగారం, బుర్ర రమేష్, కోరేపు నర్సయ్య,దమ్మ లక్ష్మణ్, గడ్డం నారాయణ లు సన్మానించారు.అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య జర్నలిస్టులకు సన్మానం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడుతున్న వినాయక నవరాత్రుల్లో భాగంగా ఆర్యవైశ్య పాత్రికేయ మిత్రులు సంఘ శ్రేయోభిలాషులు సన్మానం చేసారు వాసవి మాత ఆలయమునకు సందర్శించి గణనాథుని ఆశీస్సులతో పాటు సంఘ పక్షాన చిరు సత్కారాన్ని చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు ఆర్యవైశ్య పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం అని,ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు,కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి,ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వైఎస్ఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేద ప్రజలకు,రాష్ట్ర అభివృద్ధికి,కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.అలాగే పలు వైఎస్ఆర్ సంక్షేమ పథకాలు పేద ప్రజల మదిలో చిరకాలం నిలిచిపోయాయి అని తెలిపారు.ఈకార్యక్రమంలో పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,నాయకులు కొంతం రాజు,తుమ్మనపల్లి రాంప్రసాద్,యామ రాజయ్య,నాయిని సురేష్,ఆడెపు రమణ,మాధవరెడ్డి, ముఖిమ్,షకిల్, జాకీర్,బుర్ర మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

మల్లాపూర్ ప్రభాతవార్త:



టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు కోత్త ధాంరాజ్ పల్లి గ్రామానికి ఇద్దరు లబ్ధిదారులకు మంగళవారం 50,000 ల విలువ గల సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు ..ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మామిడి రాజశేఖర్ రెడ్డి,బద్దం సుధాకర్ రెడ్డి,ప్రభాకర్,బద్దం ఎల్లారెడ్డి, ఇప్పపెల్లి గణేష్,మొగలి రాజేందర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## గణేష్ మండపాలను తనిఖీ చేసిన బాంబు డిస్పోసల్ టీం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని గణేష్ నీ మండపాలను మంగళవారం వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో కరీంనగర్ బాంబు డిస్పోసల్ బృందం తనిఖీ చేసింది.



## సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త

:విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలని, విద్యార్థులు అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. గంభీరావుపేట మండల పరిధిలోని నర్మాల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలోని అన్ని తరగతి గదులు, వంటగదిని స్వయంగా తిరిగి పరిశీలించారు.పాఠాలు బోధిస్తూ..ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి..7,8,9,10 తరగతులలోని విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ పాఠాలను కలెక్టర్ బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు హిందీ టెక్స్ట్ బుక్ లోని పాఠ్యాంశాన్ని చదవలేకపోవడం గమనించి సంబంధిత టీచర్ పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. భవనం పైకప్పు లీకేజీ కాకుండా మరమ్మత్తు చేయించాలన్నారు.విద్యాలయం



గదుల్లోకి దోమలు, పురుగులు, పాములు రాకుండా కిటికీలను రిపేర్, మెష్ లు ఏర్పాటు చేయించాలని, వాటర్ లీకేజీలు, బిల్డింగ్ మీద నీరు నిల్వకాకుండా రూఫ్ లీకేజీ మరమ్మత్తు (వాటర్ ప్రూఫ్ఫింగ్) చేయించాలని అధికారులకు సూచించారు. విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి.మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ టోనీ ఆధ్వర్యంలో వైయస్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ప్రజలకు వైయస్ ఎంతో మేలు చేశారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ, ఉచిత వైద్యం, 108 సేవలు, ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,ఫ్యాక్స్



డైరెక్టర్ తిరుపతిరెడ్డి,మండల నాయకులు మచ్చ శ్రీనివాస్,మునిగల రాజు,జూపల్లి రాజేశ్వరరావు,చెన్నమనేని ప్రశాంత్,జలంధర్ రెడ్డి, సుద్దాల కర్ణాకర్,బండి పరశురాములు,ఆసాని సత్యనారాయణ రెడ్డి,సుద్దాల శ్రీనివాస్,రెడ్డి పరశురాములు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదలపై కదిలిన విద్యార్థులు




సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త.

విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న స్కాలర్షిప్లు, రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో అలసత్వం వహించడం సరికాదని అన్నారు, రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని అన్నారు.వాటిని విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచి బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో నడుస్తున్న సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు, రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయొద్దన్నారు. విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలని డిమాండ్ చేశారు. వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, గర్ల్స్ కన్వీనర్ సంజన, జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్, శివ, ఎస్ఎఫ్ఐ నాయకులు తిరుపతి, జలంధర్, అరుణ్, విష్ణు, యశ్వంత్ ,కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి బాలుర ఖో ఖో,వాలీబాల్ ఎంపిక పోటీలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త




మండల స్థాయి బాలుర ఖో ఖో,వాలీబాల్ ఎంపిక పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి.జిల్లా పరిషత్ పాఠశాల గాలిపల్లిలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్,పాఠశాల ప్రధానోధ్యాయురాలు మేకల పావని పోటీలను ప్రారంభించారు. పోటీలలో ప్రతిభ కనభర్చిన విద్యార్థులను జిల్లా స్థాయి కి ఏంపిక చేయడం జరుగుతుందన్నారు.తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎంపిక పోటీలలో 250 బాలురు పాల్గొన్నారన్నారు.ఈ కార్యక్రమములో కన్వీనర్ సంపత్ రావు,వ్యాయమ ఉపాధ్యాయులు బాబు, సాబీర్,రాజు,రాధారాణి, శ్రావణ్,మామిడి శ్రీనివాస్, విజయలక్ష్మి ృ,తిరుపతి, నిరంజన్ ఉన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రములో జాతీయ ఉపాధి హామీ 15 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక మంగళవారం జరిగింది.అన్ని గ్రామాలలో జరిగిన పనుల వివరాలు చదివి వినిపించారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డివో శేషాద్రి,ఏ వి వో రామారావు,ఏ ఎం వి అరుణ్ కుమార్, అంబుడ్స్ మన్ రాకేష్,నవీన్ కుమార్, మండల స్థాయి అధికారులు,పంచాయతి కార్యదర్శులు,సమస్త గ్రామాల క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ధర్నా రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించడాన్ని నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై బైఠాయించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ నివేదిక తప్పులతడకగా రూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టారని ఆరోపించారు. నివేదికపై పూర్తిగా చర్చించకుండానే ముఖ్యమంత్రి సీబీఐ విచారణ కోరడం రాజకీయ కుట్రలో భాగమని మండిపడ్డారు. తక్షణం సిబిఐ విచారణ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, నాయకులు చేరాల వెంకట స్వామి గౌడ్, నాగరాజ్ గౌడ్, కమలాకర్ రెడ్డి, చెవుల మల్లేశం, శేఖర్ గౌడ్, ఎగదండి స్వామి, వహీద్, శివయ్య దేవేందర్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




## మానేరులో గల్లంతయిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వ ఆర్థిక సహాయం

!!సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చెక్కు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ!!

గంభీరావుపేట, ప్రభాతవార్త:



భారీ వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద గల్లంతైయిన పంపు కాడి వ్యక్తి కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆర్థిక సహాయం అందజేసింది. అలాగే వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ చేతుల మీదుగా వారికి అందజేశారు. మండల పరిధిలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూ గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మీ ృకి రూ. ఐదు లక్షల చెక్కును కలెక్టర్ వారి కుటుంబీకులకు అందజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన గడ్డమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు, ప్రవీణ్ గౌడ్ కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చెక్కులు గడ్డమీది మణెమ్మకు రూ. లక్ష, ప్రవీణ్ గౌడ్ కు రూ. 50 వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, జిల్లా పశువుల సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, నాయకులు హమీద్, కొమిరిశెట్టి తిరుపతి, పర్ష హనుమాన్లు లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రహదారుల మరమ్మత్తుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారుల మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర సందీప్ కుమార్ ఝూ సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు దెబ్బతిన్న రహదారిని ప్రత్యక్షంగా పరిశీలించారు. రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు.

# విద్యార్థినీ.. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు

-విద్యార్థులు ర్యాగింగ్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

-రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో యువత ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, చరవాణిలో ఆకట్టుకునే ప్రకటనలు చూసి అత్యాశకు పోయి సైబర్ మోసగాల్ల వలలో చిక్కుకోవద్దని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. విద్యార్థులలో సైబర్ నెరలపై చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని విద్యాసంస్థలలో సైబర్ వారియర్ల చేత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని తెలిపారు. సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని భయపడవద్దని తెలిపారు. ఈ సందర్బంగా విద్యార్థులకు లోన్ యాప్స్, షేర్ మార్కెట్, ఏపీకే ఫైల్స్, కొరియర్ ,క్రెడిట్ కార్డ్, మ్యాట్రి మోని, లాటరీ గిఫ్ట్, మల్టీ లెవల్ మార్కెటింగ్ ,క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, గిఫ్ట్ ఫ్రాడ్ సోషల్ మీడియా తదితర మోసలపై విద్యార్థులకు జిల్లా సైబర్ సెల్ టీమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ తొలి దశలోనే కట్టడి చేయాలని, ర్యాగింగ్



కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడికను గకనిస్తూ ఉండాలని తెలిపారు. కళాశాల ఆవరణలో సీనియర్స్ జూనియర్స్ అనే తేడాలు లేకుండా స్నేహపూర్వకంగా చదువు కొనసాగించాలని ర్యాగింగ్ కు దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల లకు అలవాటుపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, గంజాయి రహిత జిల్లాగా మార్చడంలో విద్యార్థులు కూడా భాగస్వామ్యం కావాలని, గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందివ్వాలని తెలిపారు. విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని, కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ కృష్ణ, సైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్, కళశాల ప్రిన్సిపాల్ గుగ్గిళ్ల జగన్ గౌడ్, కళశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏక్ పెడ్ మాకే నామ్ వన మహోత్సవం కార్యక్రమం



బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో పి.ఎం.శ్రీ ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున రాష్ట్ర స్థాయి హరిత మిత్ర అవార్డు గ్రీహిత ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్. ఎల్.హెచ్.ఎం మరియు ఎంపీడీవో భీమేష్ , మండల విద్యాధికారి నాగభూషణం సమక్షంలో"ఏక్ పెడ్ మాకే నామ్" "వన మహోత్సవం" కార్యక్రమం నిర్వహించినట్టు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. బీర్ పూర్ గ్రామంలోని నర్సరీ నుండి 120 వివిధ రకాల మొక్కలను మునగ మొక్కలు ,వేప మొక్కలు, గన్నేరు మొక్కలు, వెలగ కాయ మొక్కలు, అల్లనేరడి, జామ, గన్నేరు మొత్తం 120 రకాల మొక్కలను తీసుకోవడం జరిగిందన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొరకు పౌష్టికాహారం ఇవ్వడానికి 10 మునగ, వేప మొక్కలను నాటీ వాటి సంరక్షణ కొరకు జాలిని అమర్చమని తెలిపారు. మిగిలిన 100 మొక్కలను విద్యార్థులకు ఇచ్చి వారి ఇంటి వద్ద ఏక్ పేడ్ మాకే నామ్ "అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి" సంరక్షించండి అని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో అందరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి చెట్లు ఉపయోగాలు, ప్రాధాన్యత గురించి విద్యార్థులకు అవగాహన చేశారు అలాగే మండల విద్యాధికారి సిరూప నాగభూషణం మరియు జూపాక సుదర్శన్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ వన మహోత్సవం, "అమ్మ పేరు మీద ఒక మొక్కను "నాటి వాటిని కాపాడాలని పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఉపయోగాలు , ఆవశ్యత ,మానవాళి మనుగడకు చెట్లు జీవితంలో ఒక భాగం అని మనమందరం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడాలని పాఠశాలను హరిత పాఠశాలగా మార్చాలని విద్యార్థులకు అవగాహన చేశారుఖీ "అమ్మ పేరు మీద ఒక మొక్క నాటిన" విద్యార్థులకు ఆన్లైన్లో సర్టిఫికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని విద్యార్థులకు అవగాహన చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్ , మండల విద్యాధికారి సిరూప నాగభూషణం, ఏపీవో స్వప్న, గ్రామ కార్యదర్శి నరేష్, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, జడ్పిహెచ్ఎస్ బీర్పూర్ పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి ,బి. లలిత, బి. మోనిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణ నాథుడి కి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు



సారంగాపూర్ ప్రభాత వార్త :

సారంగపూర్ , మండల కేంద్రం లో ని పలు గణేష్ మండపాలలో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల తో కలిసి గణ నాథుడి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన తో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షలు కొండ్రా రామచంద్రా రెడ్డి, నాయకులు శేఖర్, సత్యనారాయణ, బేర మహేష్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ గారు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# జగిత్యాల వార్త



## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి

■ఇటిక్యాల లో వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

రాయికల్ ప్రభాతవార్త:



మండలంలోని ఇటిక్యాల గ్రామంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఇటిక్యాల గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించడం జరిగింది... యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలేటి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నాయకుడిగా, నిరుపేదల ఆశా జ్యోతిగా పేరుగాంచిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 2న ఇటిక్యాల లో జరుపుకుంటాము అని తెలియజేస్తూవై.ఎస్.ఆర్. తన పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజల అభిమానాన్ని ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తెచ్చారు. అదే విధంగా, ఆయన చేపట్టిన పాదయాత్ర, ప్రజల సమస్యలను దగ్గరి నుండి తెలుసుకోవడం వంటివి ఆయనను ప్రజలకు మరింత చేరువ చేశాయి. ఆయన ఆకస్మిక మరణం రాష్ట్ర రాజకీయాల్లో ఒక శూన్యతను సృష్టించింది. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు, ప్రజల సంక్షేమం కోసం ఆయన పడిన తపన ఇప్పటికీ ప్రజల గుండెల్లో వారు నిల్చిపోయారు. అని మాట్లాడారు.. ఇట్టి కార్యక్రమం లో ఆదిరెడ్డి, అంజిరెడ్డి, శేఖర్, శ్రీనివాస్ యాదవ్, నారాయణ రెడ్డి, విష్ణు, రాజారెడ్డి, స్వామి, సాయగౌడ్,, పుల్లూరి రాజు, కాటిపిల్ల గంగారెడ్డి, రంజిత్, రాజేందర్ గౌడ్, రాంరెడ్డి, శ్రీధర్, గంగరాజాం తదితరులు పాల్గొన్నారు.

## బీర్ పూర్ మండల ఫైనల్ ఓటర్ల జాబితా సిద్ధం

బీర్ పూర్ ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని అన్ని గ్రామాల ఫైనల్ ఓటర్ల జాబితాను సిద్ధం చేసి మండల పంచాయతీ అధికారి కార్యాలయంలో ప్రదర్శించినట్టు ఎంపీడీవో భీమేష్ మండలంలోని 17 గ్రామ పంచాయతీ లలో 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ఫైనల్ ఓటర్ల జాబితా (వార్డు వారిగా) మరియు ఫైనల్ పోలింగ్ కేంద్రాల జాబితా పూర్తయిందని పబ్లికేషన్ చేపించడం జరిగిందని అన్నారు. మండలంలోని మొత్తం ఓటర్లు 17738 అందులో పురుషులు 8472 స్త్రీలు 9266. మండలం లోని మొత్తం పోలింగ్ కేంద్రాలు 136 అని100 వరకు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 63 అని తెలిపారు.101 నుండి 200 వరకు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 34 ఉన్నాయని 201 నుండి 400 వరకు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు 39 ఉన్నాయని మండల ఎంపీడీవో భీమేష్ పత్రిక ముఖంగా తెలియజేశారు.

# కెసిఆర్ ను బద్నాం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర

**మానకొండూర్ మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్**

**మానకొండూర్, ప్రభాతవార్త:**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను బద్నాం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కుట్ర చేస్తుందని మానకొండూర్ మాజీజెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ పేర్కొన్నారు. కాళేశ్వర్ కమిషన్ నివేదికను సిబిఐకి అప్పగిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన పట్ల మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై మండల బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నేతలు బటాయించి నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలునినాదాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శేఖర్ గౌడ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి,రాష్ట్ర రూపు రేఖలు మార్చి, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి రైతన్నల కష్టాలను తీర్చి భారతదేశంలో చరిత్రను సృష్టించిన మాజీ సీఎం కేసీఆర్ ను మసకబార్చే కుట్ర జరుగుతోందని ధ్వజమేత్తారు.పీసీ గోష్ రిపోర్టు న్యాయబద్ధమైనది కాదని.. అది తెలంగాణ ప్రదేశ్ కమిటీ రిపోర్ట్ అని విమర్శించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దృష్టి మరల్చేందుకే ప్రభుత్వం డ్రామాలు ఆడుతున్నదని మండిపడ్డారు



.రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు,తెలంగాణరాష్ట్ర అభివృద్ధి ప్రదాత కేసీఆర్ పై ఇష్టం వచ్చినట్టు రిపోర్ట్ ఇస్తే ఊరుకోమని హెచ్చరించారు.అది పక్కా ప్రణాళికతో పీసీసీ కార్యాలయంలో రాసుకున్నదేనని విమర్శించారు. ప్రాజెక్టులకు రిపేర్లు రావడం సహజమని, రాష్ట్రం, దేశంలో అనేక ప్రాజెక్టులకు మరమ్మతులు చేసి ప్రజలకు సాగు, తాగునీరు అందించిన చరిత్ర ఉందన్నారు. కానీ, కాళేశ్వరం ప్రాజెక్టులో కేవలం రెండు పిల్లర్లు కుంగిపోతే వాటిని రిపేర్ చేసి నీళ్లివ్వకుండా.. కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాదని మండిపడ్డారు.వారి కుతంత్రాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.మేడిగడ్డ వద్ద రెండు పిల్లర్లు క్రాక్ వస్తే మరమ్మతు మరిచి, ప్రాజెక్టునే తప్పు, నేరంగా చూపుతున్నారని ధ్వజమెత్తారు. వరదలతో రాష్ట్రం అతలాకుతలమై ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత రావడంతోనే బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకే ఆగమేఘాల మీద రెండు రోజులు అసెంబ్లీ పెట్టారని మండిపడ్డారు. రైతులకు సరిపడా యూరియా తేలేని దద్దమ్మ ప్రభుత్వం కాళేశ్వరం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పిట్టల మధు,శాతరాజు యాదగిరి,ఎరుకల శ్రీనివాస్ గౌడ్,ముద్దసాని శ్రీధర్ రెడ్డి,పున్నం మల్లయ్య,కనుకుంట్ల అభిలాష్, గుర్రం కిరణ్, రామంచ గోపాల్ రెడ్డి, రెడ్డి సంపత్ రెడ్డి, రాజు యాదవ్, గూడూరి సురేష్, రాజశేఖర్, పిండి సందీప్, గోపు ఈశ్వర్ రెడ్డి, పార్నందు కిషన్, రాయి కంటి కిరణ్, పురం అనిల్, రాచకట్ల రామస్వామి, యు.అనిల్, స్వామి, సంపత్ రెడ్డి,కొమురయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రజ్వల్ 2025

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**




అల్ఫోర్స్ మహిళ డిగ్రీ పిజి కళాశాల మేనేజ్మెంట్ విద్యార్థినీలు అల్ఫోర్స్ ప్రజ్వల్ 2025" పేరుతో మేనేజ్మెంట్ మీట్ నీ నిర్వహించారు. మంగళవారం రేకుర్తి రాజశ్రీ కన్వెన్షన్ లో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ బిబిఏ విద్యార్థులు వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించుకొని,నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొవలన్నారు.పట్టుదలతో శ్రమించి జీవితంలో విజయం సాధించాలని తెలిపారు. ప్రతిష్టాత్మక యూనివర్సిటీలలో ప్రవేశాలను పొందడానికి క్యాట్ లాంటి పోటీ పరీక్షకులకు సన్నద్ధం అవ్వాలని సూచించారు.అనంతరం కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థినీలు నాయకత్వ లక్షణాలను,కేస్ స్టడీస్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. మహిళాలు ఉద్యోగం కోసం అన్వేషణ చేయకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు.విద్యార్థినిలు కళాశాలలో నిర్వహిస్తున్న వివిధ నైపుణ్య శిక్షణలను ఉపయోగించుకోవాలని ఆకాంక్షించారు.వివిధ రకాల ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. సాంస్కృతిక నృత్యాలు అలరించాయి.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్, అధ్యాపక బృందం,మేనేజ్మెంట్ క్లబ్ అధ్యక్షురాలు హరిణి, కార్యదర్శి శ్రీయ,మేనేజ్మెంట్ క్లబ్ మెంబర్స్ ,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## జిల్లాకు నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రాక

**మానకొండూర్, ప్రభాతవార్త:**



బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు బుధవారం జిల్లా కేంద్రానికి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా రానున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ జిల్లాకు మొదటిసారిగా వస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామ చందర్ రావు కు ఘనస్వాగతం పలికేందుకు మండలంలోని బిజెపి కార్యకర్త లు, నాయకులు,అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని భూత్ స్థాయి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్సార్

**సుడా చైర్మెన్ నరేందర్ రెడ్డి**

**ఘనంగా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి**

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**




దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చేసిన సేవలు మరువలేనివి సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. అందులో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్ మానేరు ప్రాజెక్టు,వరదకాలువ,కొండగట్టు జేఎన్టీయూ,మంథని జేఎన్టీయూ, శాతవాహన యూనివర్సిటీ,పాలిటెక్నిక్ కాలేజ్ లను స్థాపించి రాజశేఖర్ రెడ్డి అన్ని రంగాలలో జిల్లాను అభివృద్ధి చేసి ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారనీ తెలిపాయి.ఆనాడు రైతుల ఆత్మహత్యలను గుర్తించి ఒక్క సంతకంతో రైతు రుణమాఫీ చేయడం,విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తు కోసం ఫీజు రియంబర్స్మెంట్, పేద ప్రజలకోసం ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఇందిరమ్మ ఇండ్లు ఈవిధంగా వారు ప్రవేశపెట్టిన పథకాలు ఎంతో స్పూర్తిదాయకమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో మరెన్నో ప్రజాప్రయోజన సంక్షేమపథకాలను అమలు చేస్తూ వైయస్ఆర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళుతూ, కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చేరువయ్యేలా సేవ చేస్తున్నారని వివరించారు.మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో వైయస్సార్ ను స్మరించుకుంటూ ఆయన వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పులి ఆంజనేయులు గౌడ్,శ్రావణ్ నాయక్,కొరివి అరుణ్,వెన్న రాజమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు బారులు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూరు మండల కేంద్రంలో తూర్పు దర్వాజా వద్ద గల డీసీఎంఎస్ ఎదుట మంగళవారం యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరారు. రైతులు తమ ఆధార్ కార్డు పట్టుకొని గంటల తరబడి క్యూలో నిలబడితే ఒక్క యూరియా బస్తా మాత్రమే ఇవ్వడంతో అసహనం వ్యక్తం చేస్తూ వెనుతిరిగి వెళ్ళిపోయారు. జిల్లా అధికారుల స్పందించి మండల రైతులకు సరిపడే యూరియాను అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# కరీంనగర్ వార్త



## బాధిత కుటుంబానికి... మాజీ ఉపసర్పంచ్‌పొన్నం పరామర్శ

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:**



మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన సానగొండ బుచ్చవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.బాధిత కుటుంబాన్ని మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ మంగళవారం పరామర్శించారు. బుచ్చవ్వ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేశారు.ధైర్యంగా ఉండాలని సూచించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనిల్‌గౌడ్ వెంట పోతుగంటి సంపత్, అనోద అంజయ్య,సానగోండ నరసింహ స్వామి,కొలకాని సాయిలు, బీనపల్లి శ్రీనివాస్, మార్క సారయ్య,గీకురు రాములు, సానగోండ సది,కోహెడ రాములు, మాచర్ల నర్సయ్య,దుర్గం మధునయ్య, అలువాల కనకరాజేశం, కోహెడ సమ్మయ్య, సానగోండ హరీష్ ,తదితరులు ఉన్నారు.

## పదివేల ఖర్చు తో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన దాట్ల ఐలయ్య

**విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలువాలని సూచన**

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం బాబుపేటకు చెందిన దాట్ల ఐలయ్య పూర్వ విద్యార్థి తన సొంత ఖర్చులతో పదివేల రూపాయలు వెచ్చించి విద్యార్థులు అందరికీ ప్రధానోపాధ్యాయులు ఎల్ మనోహర్ నాయక్,మాజీ సర్పంచ్ సురేందర్,శివ రాజేశ్వరయ్య, చారి, చేతుల మీదుగా సంయుక్తంగా విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాట్ల ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకుంటూ ఉన్నత స్థాయిలో నిలవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల అభివృద్ధి కోసం తమవంతుగా ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.పలువురు ఐలయ్యకు అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఎల్ మనోహర్ నాయక్ మాట్లాడుతూ ఐలయ్య సేవ భావం కలిగి ఉండడం అభినందనీయమని అన్నారు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, మోహన్ రావు, ముకుంద రెడ్డి మర్రి రవికుమార్,శారద, సత్యప్రభ, తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో మహిళలు ధర్నా

**శంకరపట్నం, ప్రభాతవార్త :**



మండలంలోని మొలంగూరు గ్రామ మెయిన్ రోడ్ పై మంగళవారం రాత్రి మహిళాలు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కాలనీలో గత కొద్ది రోజుల నుండి గ్రామపంచాయతీ సిబ్బంది, కార్యదర్శి త్రాగునీరు అందించడం లేదని వెంటనే కాలనీ వాసులకు త్రాగునీరు అందించాలని నిరసన తెలిపారు .

# కాంగ్రెస్ సర్కార్ కక్ష సాదింపుకు వ్యతిరేకంగా..

## హుజురాబాద్, జమ్మికుంటలో బిఆర్ఎస్ నేతల హల్‌చల్..

### ధర్నాలు, రాస్తారోకోలు.. అరెస్టులు.. స్థంబించిన రాకపోకలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేండ్ల నుండి ప్రజాసంక్షేమానికి ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ అధినేత కేసిఆర్, ఆయన కుటుంబ సభ్యులపై కక్ష పూరితంగా వ్యవహరిస్తూ కాళేశ్వరం పేరుతూ కాలయాపన చేస్తూ, ఏ తప్పులు దొరకకపోవడంతో సిబిఐకి కేసులు అప్పగించడంపై బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి పిలుపుతో మంగళవారం హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఒక్కసారిగా భగ్గుమన్నారు. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ అమరవీరుల స్థూపం, తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా, రాస్తారోకో చేయగా జమ్మికుంట పట్టణంలో కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ జెసిబి సంపత్, పోడేటి రామస్వామిల ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో ధర్నా, రాస్తారోకో నిర్వహించగా, ఇల్లందకుంటలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, సరిగొమ్ముల వెంకటేష్‌ల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. హుజురాబాద్ అమరవీరుల స్థూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నడిరోడ్డుపై బైఠాయించడంతో రాకపోకలు స్థంబించిపోయాయి. కొంత సమయం తర్వాత పోలీసులకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు వాగ్వాదం చోటుచేసుకుని రోడ్డుపై నుండి పక్కకు లాగివేసారు. అక్కడి నుండి వెళ్లిన పార్టీ శ్రేణులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు కొంతసేపు బైఠాయించి రైతాంగానికి సరిపడ యూరియా అందించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కనకయ్యకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వినతి పత్రం సమర్పించారు. ఇది ఇలా ఉండగా, జమ్మికుంట గాంధీచౌక్ వద్ద బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో వ్యూహాత్మకంగా రాస్తారోకో నిర్వహించడంతో రాకపోకలు తీవ్రంగా స్థంబించిపోయాయి. ధర్నా వద్దకు సిఐ రామకృష్ణ గౌడ్, ఎస్సైలు సతీష్, నాగరాజులు సిబ్బంది రోడ్డుపై బైఠాయించిన వారిని ఎంత పక్కకు లాగివేయడానికి ప్రయత్నాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పోలీసులను ముప్పతిప్పలు పెట్టి గ్రూప్‌లుగా విడిపోయి రోడ్డుపై బైఠాయించారు. రాజేశ్వర్‌రావు, రమేష్, మరికొంత మంది బిఆర్ఎస్ నేతలను అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి కొంత సమయం తర్వాత వదిలిపెట్టారు. హుజురాబాద్, జమ్మికుంటలో జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో బండ శ్రీనివాస్, తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ అసమర్ధత విధానాలను కప్పిపుచ్చుకోవడానికి కాళేశ్వరం పేరుతో రెండేళ్ల కాలయాపన చేసి, స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించిన తరుణంలో బిజెపితో కుమ్మక్కైన కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ ధర్యాప్తుకు నివేదిక అప్పగించడం వారి అసమర్ధతతకు నిదర్శనమన్నారు. కేసిఆర్ తెలంగాణ ప్రజలకు కారణ జన్ముడని, ఆయన విరోచిత పోరాటం వల్లనే ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావించిన విషయం రాష్ట్ర ప్రజలందరికి తెలుసని కేసిఆర్‌ను రాష్ట్ర ప్రజల హృదయాల నుండి దూరం చేయలేరని వారు అన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరిత చర్యలు మానుకోవాలని ఇచ్చిన హామీలను నేరవేర్చాలని రైతాంగ సమస్యలపై దృష్టి సారించాలని వారు డిమాండ్ చేసారు. బిఆర్ఎస్ పార్టీపై అబద్దపు గ్లోబల్ ప్రచారాలు కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కై చేస్తున్నారని వారి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ నేతలు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు తిరుపతి రావు, పర్లపల్లి రమేష్, గాజుల భాస్కర్, కాంట్రాక్టర్ మల్లయ్య, పొనగంటి శ్రీధర్, ఖాదర్, జానీ, యేబూషి ఆర్యన్ కౌశిక్, ఇరుముల్ల సురేందర్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, కొండాల్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్, ఆకినపల్లి శిరిష, గందె శ్రీనివాస్, కరాటే సమ్మయ్యలతో పాటు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వందలాది మంది పాల్గొన్నారు.



## హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంటలో..

## ఘనంగా వైఎస్ 16వ వర్ధంతి వేడుకలు..

### 108 ఆ మహానీయుని పుణ్యమే.. కాంగ్రెస్ నేతలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

నాటి దివంగత ముఖ్యమంత్రి, ప్రజాసంక్షేమ పితమహుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా ఆయనకు నివాళులు అర్పించారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిదిలోని బోర్నపల్లిలో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సందమల్ల నరేష్, దుబాసి బాబు, సందమల్ల బాబుల ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధులకు, పిల్లలకు పండ్లు పంపిణీ చేసారు. జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక గాంధీచౌక్ వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 16వ వర్ధంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందమల్ల నరేష్, సుంకరి రమేష్, పెద్ది కుమార్, పొనగంటి మల్లయ్యలు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి తన ప్రజాస్వామ్య పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు ఒక మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత ఆ వ ం ఎ ె శ నీ య ు ఖ ని ే క దక్కుతుందన్నారు. 2004లో మొదటి సారిగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన పాదయాత్రలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా, మడమ తిప్పకుండా నిబద్ధతతో, అంకుటిత దీక్షతో అమలు జరిపిన గొప్ప ప్రజా నాయకుడని కాంగ్రెస్ నేతలు ఈ సందర్బంగా కొనియాడారు. ఆరోగ్య శ్రీ, 108, రైతులకు ఉచిత కరెంట్, మెడికల్ రియంబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికి దేశంలోని అనేక రాష్ట్రాలలో స్పూర్తిగా తీసుకుని అమలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఒక్కొక్కరు గుర్తు చేసారు. నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి పథకాన్ని ప్రవేశపెట్టి పేదింటి బిడ్డలు ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించిన పరిపాలన దక్షుడని ఆయన పాలన చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని వైఎస్ రాజేశేఖర్ రెడ్డి ఆశయాలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజస్వామ్యావాదులు మరిన్ని ముందు తరాల కోసం తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్ రెడ్డి, సాయిని రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్శురాం, కట్కూరి యుగేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, శివ, రేణుక, హుజురాబాద్ కార్యక్రమంలో కె ఆర్ భిక్షపతి, జంగ అనిల్, రవియాదవ్, రవితేజ, కార్తికేయ, సాయి శ్రీ చరణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## మహారాజ గణపతి మంటపంలో.. మహాఅన్నదానం..

### మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులకు సన్మానం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని వందలాది వినాయక మంటపాలలోని వినాయకులతో పాటు మేదరివాడలో ముంబై నుండి తెప్పించిన మహారాజ గణపతి మంటపంలో మంగళవారం జమ్మికుంట పట్టణ ప్రజలకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు స ం వ త్స రా ల ు గా మేదరివాడలో విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ మంటపం వద్ద జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు దంపతులు ప్రతియేట మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అత్యంత ఆకర్షణీయంగా 35ఫీట్ల ఎత్తున్న ఉండే మహారాజ గణపతిని ముంబై నుండి లక్ష 11వేల రూపాయలకు కొనుగోలు చేసి, తీసుకువచ్చిన ఈ గణనాథున్ని జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ పురోహితులు మండలేముల కపర్తి శర్మ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అదేరోజు సాయంత్రం జమ్మికుంటలో నవరాత్రి ఉత్సవాలలో ఈ విగ్రహాన్ని ప్రతిష్టించారు. మహాఅన్నదాన కార్యక్రమం సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు దంపతులను ఘనంగా సన్మానించారు. పాలరాతి విగ్రహాంగా దర్శనమిస్తున్న ఈ వినాయకుడు పట్టణంలోని భక్తులను విశేషంగా ఆకర్షిస్తుంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు బత్తిని శ్రీకాంత్, దేవూరి వినయ్, పోశెట్టి సాయిరాం, వీణవంక శివ, మదిరే దినేష్‌లతో పాటు పలువురు పాల్గొనగా సుమారు రెండు వేల మంది భక్తులు మహాఅన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.



## తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని మాచినపల్లి, ఆబాది జమ్మికుంట, కోరపల్లి, మోత్కులగూడెం, రంగమ్మపల్లి, పెద్దంపల్లి, విలాసాగర్, కొత్తపల్లి తదితర గ్రామాల్లోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం తర్వాత గత ఫిబ్రవరిలో కరీంనగర్ జిల్లాలో నియామకం పొందిన 2008 డీఎస్సీ ఉపాధ్యాయుల వేతనాలు ఇప్పటి వరకు చెల్లించలేదని, వారి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, గత కొన్ని ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని, ఈ మధ్యలో ప్రభుత్వం చేపట్టిన ప్రమోషన్లలో జాయిన్ కాకుండా ఖాళీగా మిగిలిపోయిన మిగతా నాన్ జాయినింగ్ పోస్టులను సీనియారిటీ లిస్టులలో తర్వాత ఉన్న అభ్యర్థులచే భర్తీ చేయాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా సహా అధ్యక్షులు కట్కూరి శ్రీధర్ రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ వింగ్ కన్వీనర్ జిట్టవేణి శ్రీను, జమ్మికుంట మండల శాఖ అధ్యక్షుడు బైరి సురేష్, కామిరెడ్డి రాజిరెడ్డి, కేతిరి శ్రీనివాస్ రెడ్డి, పింగిలి విజయ, అలబాక పణి కుమార్, బండ సారంగం, స్నేహలత, పద్మ, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి డిసిపి కరుణాకర్ మంగళవారం సందర్శించారు. పోలీస్‌స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి, పిటిషన్‌లను, వాటి రికార్డ్‌లను తనిఖీ చేశారు. నమ్మోదైన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ కేసులు వివరాలు, ప్రజలతో, ఫిర్యాదు దారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. డిసిపి, పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మహిళా సిబ్బందిని, అన్ని డ్యూటీలు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే



విధంగా చూడాలన్నారు. గణేష్ నవరాత్రుల అనంతరం మండపాల నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జనం రోజు పూజ కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేసుకొని విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో జరగాలని, సమస్యాత్మక ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రాంతాలలో అన్ని రకాల భద్రత, రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ఎస్ఐలు భూమేష్, రమేష్, అనూష ఉన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఘనంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్రప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ జన్మదిన వేడుకలను బిజెపి తిలక్‌నగర్ మాజీ మండల అధ్యక్షులు గోపగోని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా మాజీకార్యదర్శి మహావాది రామన్న హాజరయ్యారు. గోదావరిఖని లోని అమ్మ పరివార్ ఆశ్రమంలో కేక్‌కట్ చేసి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ సులువ లక్ష్మీ నర్సయ్య, మాజీ కౌన్సిలర్ దాసరి శ్రీనివాస్ గౌడ్, పితకారి చంద్రశేఖర్, మాజీ మండల అధ్యక్షుడు గొడిశెల కమలాకర్, కొమ్ము శ్రీను, చుక్కల రాములు, సమ్మి రెడ్డి, శ్రావణ్, రాకేష్, రమేష్ తదితరులున్నారు.

## ఘనంగా దివంగత మాజీ సిఎం వైఎస్ఆర్ వర్ధంతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మజీద్ చౌరస్తాలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భూషణవేణి సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ సిఎం వైఎస్ఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల రుణ మాఫీ చేశారని, పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. 104, 108 సేవలను తీసుకు వచ్చారని తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలన్న ఉద్దేశ్యంతో ఫీజురియంబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకు వచ్చారని అన్నారు. ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నెత్తెట్ల కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నదీమ్, నల్లగొండ కుమార్, ఫణీంద్ర, భూపతి, కళ్యాణ్, గంగుల రాకేష్, అడప సంతోష్, కళ్యాణ్, నక్క సంతోష్ తదితరులున్నారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలను బిజెపి పెద్దపల్లి మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేవునిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నంబులాద్రి నరసింహస్వామి దేవాలయంలో ప్రదీప్‌కుమార్ పేరు మీద పూజ, అర్చన నిర్వహించారు. విద్యార్థి నాయకుడిగా, యువ నాయకునిగా ఎంతో మంది సాధారణ కార్యకర్తలను అసాధారణ నాయకులుగా తీర్చిదిద్దిన మార్గదర్శి ప్రదీప్ కుమార్ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎబివిపి రాష్ట్ర కార్యదర్శిగా, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షునిగా, బిజెపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియమించబడి నిరంతరం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రదీప్ కుమార్ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆయన ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, శంకర్, వొల్లె తిరుపతి యాదవ్, పడాల శ్రీధర్, ముంజ రాజేంద్రప్రసాద్, చిలుక తిరుపతి, శ్రీనివాస్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన డిసిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి మంగళవారం సందర్శించారు. ముందుగా గణనాథులను దర్శించుకున్నారు. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. అనంతరం మండపాల నిర్వాహకులతో మాట్లాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గణేష్‌మండపాల నిర్వాహకులు డిసిపి, ఇన్స్పెక్టర్‌లను సన్మానించారు.

## ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో గుర్తింపు సంఘం ఎఐటియుసి ప్రతినిధులు, ఆర్జీ 1 వివిధ విభాగాల అధికారులతో ఇన్‌ఛార్జి ఎస్ఓటుజిఎం రమేష్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం మంగళవారం జరిగింది. గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పరిష్కారం జరిగినవని, మరికొన్ని జరగాల్సి ఉందని, అన్నింటికి సానుకూల వాతావరణంలో పరిష్కారం జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ప్రతినిధులు 11 సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. గుర్తింపు సంఘం ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్‌ఛార్జి ఎస్ఓటుజిఎం రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, నాయకులు రంగు శ్రీను, మహేష్, అశోక్, వెంకట రెడ్డి, సిద్దమల్ల రాజు, మల్లికార్జున్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, అధికారులు అంజనేయులు, రమేష్, జితేందర్ సింగ్, అంబిక, వసంత కుమార్, వేణు, హన్మంత రావు తదితరులున్నారు .

## ప్రజల గుండెల్లో వైయస్సార్ ది చెరగని ముద్ర

గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్సార్ చేసిన సేవలను ప్రజలు మరిచిపోరని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, 108, ఆరోగ్యశ్రీ తదితర సేవలు ప్రజలకు అందుబాటులో తెచ్చారని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషిచేసి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి అర్హికంగా ఎదిగేందుకు పాటు పడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత, సురేష్, అంతటి లక్ష్మణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథునికి కుంకుమ పూజ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం వెంకటేశ్వరస్వామి గణేష్ మండపంలో మహిళలు అధికసంఖ్య లో పాల్గొని కుంకుమపూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. భక్తులుఅధిక సంఖ్య లో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు, కొత్త మల్లేష్, ఆవుల అనిల్, కొత్త తిరుపతి, కొత్త లక్ష్మణ్, కామస్వామి, తమ్మనవేణి శ్రావణ్, కొత్త కిరణ్, ఠాకూర్ శివ సింగ్, ఆవుల హరీష్, కొత్త వివేక్, లవన్, మహేష్, అఖి, అర్చకులు ఓంకార్, రామానుజం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థుల వైకల్యాల నిర్ధారణ శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం మండలానికి చెందిన దివ్యాంగ విద్యార్థులకు అలింకో, సమగ్ర శిక్షణ పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత పరికరాల కోసం వైకల్యాల నిర్ధారణ శిబిరాన్ని నేడు బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల అమర్‌చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం మండలంలోని 18 సంవత్సరాలలోపు దివ్యాంగ విద్యార్థులు ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. వివరాలకు విలీన ఉపాధ్యాయులు శ్రీనివాస్‌ను 9110795320 సంప్రదించాలని సూచించారు. ఈ శిబిరానికి వచ్చే విద్యార్థులు రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు వెంట తీసుకెళ్లాలని కోరారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు


చొప్పదండి ప్రభాతవార్త,



దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16 వ వర్ధంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, ఆత్మ చైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య గౌడ్,మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్ నాయకులు ముద్దం తిరుపతి, గుర్రం రమేష్ గౌడ్,కదారి శంకర్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్,నెరుమట్ల మల్లేశం,కళ్లెం రవీందర్,మారు తిరుపతి రెడ్డి, అనుమాండ్ల సత్యం,నూనె చందు,గుంటి స్వరూప,కోలపూరి శ్రీకాంత్, నల్లాల అఖిల్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఇర్ల స్వామి,పత్తిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్,గోస్కుల కొమురెల్లి, గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్,గడమల్ల గంగారం,కనుమల్ల రాజశేఖర్,ఆకుల సురేష్,బొడిగే తిరుపతి,పాలూరి ప్రసాద్,జహంగీర్,బున భీమయ్య,యమ తిరుపతి,గడుగు నరేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 108 గృహాలలో హనుమాన్ చాలీసా పారాయణం ఆకట్టుకున్న నగర సంకీర్తన

చొప్పదండి ప్రభాతవార్త,



దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం లో కోటి హనుమాన్ చాలీసా పారాయణము నిర్వహించిన సందర్భంగా ఉట్నూర్ కు చెందిన రమణయ్య సుభద్ర తమ పట్టణంలో 108 గృహాలలో హనుమాన్ చాలీసా పారాయణము చేయాలని సంకల్పము చేసినారు ఈ సందర్భంగా 108 ఇండ్లలో హనుమాన్ చాలీసా పారాయణం జరిగిన సందర్భంగా ఉట్నూర్ గ్రామంలో నగర సంకీర్తన తో పాటు హరిహర భక్తి గీతాలు భగవాన్ నామస్మరణ చేశారు వారి స్వగృహంలో హరే రామ హరే కృష్ణ సేవాసమితి చొప్పదండి హనుమాన్ భజన మండలి జ్ఞాన సరస్వతి భజన మండలి ఆదిలాబాద్ భజన మండలి ఉట్నూర్ భజన మండలి సహా అన్ని భజన మండలాలు పాల్గొని సంకీర్తనలు భగవంతుని నామస్మరణ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండికి చెందిన ఉత్తమ గాయకులు రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత చీకట్ల లచ్చయ్య ను హరే రామ హరే కృష్ణ సేవా సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు దండె రమాదేవి గుర్రం అరుణ గాజుల రమాదేవి దండె రవీందర్ లనురమణయ్య సుభద్ర ఘనంగా సన్మానించారు

## ఘనంగా కుంకుమ పూజ లలిత సహస్ర పారాయణం

చొప్పదండి ప్రభాతవార్త, పట్టణంలోని ఏడవ వార్డులోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండపంలో కుంకుమ పూజ లలిత సహస్ర పారాయణాన్ని



ఘనంగా నిర్వహించారు ఈ మేరకు మండప అర్చకులు తిరునహరి సాయి కృష్ణమాచారి సహాయ అర్చకులు ఆడిచర్ల రవి కిరణ్ లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలో భాగస్వాములు అయినారు ఈ కార్యక్రమంలో సిరిపురం సుజాత సిరిపురం శైలజ సిరిపురం సిరివెన్నెల సిరిపురం స్వాతి పేరుకు పద్మ ఆడపు అంజలి దోస భవాని మోతె సూరమ్మ సిరిపురం నరసమ్మ సిరిపురం సుజాత సిరిపురం సత్య కల కట్ట శారద శంకరయ్య విజయ పలువురు భక్తులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 16 వర్ధంతి

మల్యాల, ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 26 వ వర్ధంతిని మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సోని అమ్మ గుడి వద్ద నిర్వహించారు, ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి, రామలింగారెడ్డి, ఆదిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ,తిరుపతి, సతీష్ రెడ్డి, అనిల్ ,లక్ష్మణాచారి, సురేష్,మురళి, అంజయ్య, సంజీవ్ ప్రసాద్, సాయి పాల్గొన్నారు

## వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని నవోదయ సమీపంలో గల ఎస్సారెస్పీ కాలువ ర్యాంపు లో వినాయక నిమజ్జన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు ఈ మేరకు చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు నయాబ్ తాసిల్దార్ వి శ్రీనివాస్ పలువురు ఫైర్ హెల్త్ సిబ్బందితో కలిసి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు నిమజ్జనం సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు నిమజ్జనానికి వచ్చిన భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ జూనియర్ సాహకులు అంజయ్య పలువురు మున్సిపల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు

## కుల సంఘ భవనాలకు రూ 20 లక్షల ప్రొసీడింగ్స్ అందజేత

మల్యాల , ప్రభాతవార్త,



మల్యాల మండలం నూకపల్లి గ్రామంలోని 4 కుల సంఘాల భవన నిర్మాణాలకు గాను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం సంఘ భవనానికి 5 లక్షల చొప్పున నియోజకవర్గంలోనే ఎక్కడ లేని విధంగా సంఘ భవనాల అభివృద్ధి పనులకు గాను రూ, 20 లక్షల మంజూరు చేశారని మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా చైర్మన్ తో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ మేరకు మంగళవారం మూకపెల్లి గ్రామంలోని ముదిరాజ్ ,మాల, మాదిగ, మున్నూరు కాపు సంఘాల భవన నిర్మాణాలకు గాను మంజూరు చేసిన నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ ప్రతులను చైర్మన్ ఆయా కుల సంఘ నాయకులకు అందజేశారు,కార్యక్రమంలో, స్థానిక నాయకులు మిలిటరీ శీను, సురేష్, అంజయ్య, రమేష్, గంగాధర్, జలంధర్, తదితరులు పాల్గొన్నారు

## గ్రామాలు వార్డుల వారీగా ఓటర్ లిస్టు విడుదల

**మల్యాల, ప్రభాతవార్త** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మల్యాల మండలం లో 19 గ్రామాలలో గ్రామ పంచాయతీ వారిగా వార్డుల వారీగా ఓటర్ లిస్ట్ లను పబ్లికేషన్ పూర్తి చేయడం జరిగిందని ఎంపీడీవో స్వాతి తెలిపారు, ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని నోటీసు బోర్డుపై ఆయా పంచాయతీ వార్డుల వారీగా ఓటరు జాబితా లను విడుదల చేశారు, కార్యక్రమంలో పంచాయతీ అధికారి ప్రవీణ్ తో పాటు కార్యదర్శులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## సీనియర్ సిటిజనులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మల్యాల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని సీనియర్ సిటిజన్లకు ప్రత్యేకించి సంక్షేమ బోర్డు ఏర్పడి చేసి , వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనితెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజెన్ల సంక్షేమ సంగం కార్యదర్శి మార్త సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు, రాష్ట్రవ్యాప్తంగా నలభై లక్షల మంది వయో వృద్ధులు ఉన్నారని, వారికి ప్రభుత్వ పరంగా అందవలసిన సౌకర్యాలు పథకాలు అందడం లేదని దానివల్ల వారు అనేక ఇబ్బందుల గురవుతున్నారని, అంతేకాకుండా వారి హక్కులు నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇందుకు ప్రభుత్వం వెంటనే సీనియర్ సిటిజెన్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందని ఆయన పేర్కొన్నారు,

## మల్యాలలో కోతుల స్వైర విహారం

మల్యాల, ప్రభాత వార్త



మల్యాల మండల కేంద్రంలో కోతుల బెడద నానాటికి పెరిగిపోవడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు, ప్రజలు ఇంట్లో నుండి బయటకు రావడానికి జంకుతున్నారు, అంతేకాకుండా కోతులు ఇండ్లలో కూడా చొరబడి తమ ప్రతాపాన్ని చూపి వృద్ధులు, చిన్నారులు పై ప్రతాపం చూపిస్తున్నాయి, అంతేకాకుండా చేతిలో గాని ఇంట్లో గాని తినే పదార్థాలు ఏవి ఉన్న లాక్కెళ్ళడం సహజంగా మారింది,దీంతో కోతుల దాడులతో పలువురు గాయాలతో ఆస్పత్రుల పాలవుతున్నారు, గుంపులు గుంపులుగా కోతులు ఇండ్లలోకి చొరబడడం, రోడ్లపై కూడా స్వైర విహారం చేస్తున్నాయి, వీటివల్ల ఇంట్లో నుండి బయటకు వెళ్లడానికి కూడా ప్రజలు భయ పడుతున్నారు, ఉదయం వేళ చిన్నారులను పాఠశాల కు పంపించేందుకు, తిరిగి వారు ఇంటికి వచ్చే క్రమంలో కూడా కోతులు దాడులకు పాల్పడుతుండడం ఈ సమస్యను పట్టించుకునే నాథుడు లేకపోవడం వల్ల గ్రామం లో తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి,కాగా, మంగళవారం రోజు పెద్ద ఎత్తున కోతులు రోడ్లపై స్వైర విహారం చేసి ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేశాయి, ఈ గుంపును తరిమేందుకు కోతులతో ప్రజలు కుస్తీ పడాల్సి వచ్చింది,అధికారులు ఇప్పటికైనా ఈ సమస్యను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,

## గంగాధర మండల స్థాయి క్రీడా పోటీలు

**గంగాధర,ప్రభాత వార్త:** మండలం కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా



మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు మాట్లాడుతూ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని, గెలుపోవటములను సమానంగా స్వీక రించాలని, గంగాధర మండలం జట్టును జిల్లాలో అగ్రగామిగా నిలపాలని తెలిపారు. మంగళవారం రోజున బాలికల విభాగంలో కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాలలో, 14 మరియు 17 సంవత్సర లోపు విభాగాలలో మండలంలోని వివిధ గ్రామాల నుండి విద్యార్థి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర శ్రీలీ ప్రధానోపాధ్యాయురాలు అనిత కుమారి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్, ఓబీసీ మండల కార్యదర్శి బాబు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు హరికిషన్, రవీందర్, రాజబాబు, కృష్ణవేణి, రాకేష్, నాగార్జున, దివ్య, రజిత, శివాజీ, ఏ రాకేష్ పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి





**-మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీలు గంగపాలైనయి**

**-బీఆర్ఎస్ నాయకుల మండిపాటుప్రధాన రహదారిపై ధర్నా**

రుద్రంగి ప్రభాత వార్త:

కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి.తెలంగాణలో శాశ్వత సాగు నీటి సమస్య పరిష్కారం కోసమే కాళేశ్వరం నిర్మాణం.కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం గంగపాలు కాలేవు.. మీరు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు గంగపాలు అయినయి అంటూ బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కళేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి జరిగిందంటూ కేసీఆర్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా రుద్రంగి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి,గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఎస్ఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ధర్నాను విరమింపజేసారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..కాళేశ్వరం ప్రాజెక్టులో ఎలాంటి అవినీతిజరుగలేదని, అసెంబ్లీ సాక్షిగా మాజీ మంత్రి హరీష్‌రావు బహిర్గతం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, రాష్ట్ర రూపు రేఖలు మార్చిన కెసిఆర్.రేవంత్ రెడ్డి ప్రభుత్వం బద్నాం చేయాలని కుట్రలకు పాల్పడుతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నేడు రాష్ట్రంలో వేల ఎకరాల బీడు భూములు సాగు లోకివచ్చాయన్నారు.రైతుల కోసం కేసీఆర్ ఏం చేశారో తెలంగాణలోని ప్రతి రైతుకు తెలుసన్నారు. బీఆర్ఎస్ హయాంలో గతంలో ఎప్పుడు లేని విధంగా గోదావరిజలాలలో మండలంలోని వేములవాడ చెరువులను నింపడం జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆరున్నర కోట్లు అవినీతి జరిగిందని, దీనిపై విచారణ జరపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిబిఐ కి అప్పగించడం దుర్మార్గమని, అసెంబ్లీ సాక్షిగా అక్బర్ ఓవై అసుద్దీన్ కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఎంత చక్కగా వివరించారో ముఖ్యమంత్రికి తెలువదా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే బీడు భూములు పచ్చగా మారయని, సాగు నీటి కోసం రైతులు రోడ్లెక్కుతే ఆ ప్రాజెక్టు ద్వారానే ప్రభుత్వం సాగు నీటిని విడుదల చేసారని అంతటి గొప్ప ప్రాజెక్టు పై అవినీతి జరిగిందనడం సిగ్గు చేటని అన్నారు. కేసులు, విచారణలు కేసిఆర్ కు కొత్తేమి కాదని అన్నారు. కాళేశ్వరం కాదు కూళేశ్వరం అంటూ కాంగ్రెస్ నాయకులు అనడం సిగ్గు చేటన్నారు. ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి మోసమోపాయరని, మోసం చేతిని ఎక్కడ పెట్టాలో ప్రజలు నిర్ణయించుకున్నారు. వచ్చే స్థానికల ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటు వేసి గెలిపిస్తే మీ పక్షాన ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు. ఇదిలా ఉండగా అదే సమయంలో యూరియా కోసం రైతు వేదిక వద్ద రైతులు గుమిగూడడంతో వారికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిలదీసారు. మా గ్రామం అని చెప్పుకునే ఎంఎల్ఏ రైతుల కష్టాలు కనబడడం లేదా అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గణబతి బొప్ప మోరియా.. కావలయ్యా యూరియా అంటూ రోడ్డు పైకి వచ్చి నినాదాలు చేసారు. వరి పంటకు ఇప్పటికి ఒక్క బస్తా కూడా ఇవ్వలేదని, మొదటి దఫా ఇంకా యూరయా చల్లలేదని, ఇలా అయితే పంట ఎలా పండుతని మహిళా రైతు కన్నీరు పెట్టుకున్నారు. నాలుగు సార్లు తిరిగిన ఒక్క బస్తా యూరియా ఇవ్వలేదని చిట్యాల మహేష్ అనే రైతు పెట్రోల్ మీద చల్లుకోవడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపిపి గంగం స్వరూప మహేష్,మంచె రాజేశం, కంటె రెడ్డి, ఆకుల భూమక్క, చెప్యాల గణేష్, మాడిశెట్టి ఆనందం, నాయిని రాజేశం, దుబ్బ రవి, అల్లూరి గంగారెడ్డి, భూమా నాయక్, బోయినిచంద్రయ్య, కాదాసు లక్ష్మణ్, ఉప్పులూటి గణేష్, కొడగంటి శ్యామ్, తలారి నర్సయ్య, గెంటె ప్రశాంత్, పెద్దులు, గంగారెడ్డి, గంగాధర్, నరేష్, బాబా, వెంకటిలతోపాటు బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిన మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి

**-గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి**

రుద్రంగి ప్రభాతవార్త :



రెండు రాష్ట్రాల్లోని ప్రజలు ప్రతి ఒక్కరి గుండెల్లో మాజీ ముఖ్యమంత్రివైఎస్ రాజశేఖర్ రెడ్డి నిలిచి ఉన్నాడని గ్రామ శాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డిపేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని ఇంద్ర చౌక్ వద్ద మంగళవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలోమాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలో వారి కృషితో అభివృద్ధి జరిగింది అన్నారు. పాదయాత్ర ద్వారా రైతుల కష్టాలను తెలుసుకొని వారిసమస్యలను తీర్చే విధంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసితర్వాత మొదటి సంతకం రైతుల కష్టాలు తుడిచే విధంగా ఉచిత విద్యుత్‌పైన చేయడం రైతులకు విత్తన సబ్సిడీతో పాటు ఐకెపి సెంటర్ గాని ప్రతిపథకం రైతులకు నిరుపేదలకు చెందే విధంగా ప్రవేశపెట్టడం ప్రతి ఒక్కరిగుండెల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసి గట్ల మీనయ్య, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గండి నారాయణ, ఎర్రం గంగ నర్సయ్య, కేసిరెడ్డి నర్సారెడ్డి, తర్రె లింగం, పల్లి గంగాదర్, ఇప్ప మహేష్, గడ్డం స్వామి, సూర యాదయ్య, మాడిశెట్టి అభిలాష్, ఎర్రం రాజలింగం, ఎర్రం అరవింద్, ఎంగల మల్లేశం, నారాయణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహానేతకు ఘన నివాళులు

**-ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా**

ప్రభాతవార్త కోనరావుపేట:



మరపురాని మహానేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో మండల శాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ 16 వ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... మాజీ సీఎం వైయస్సార్ పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని అన్నారు. రైతులకు ఉచిత కరెంటు రుణమాఫీ పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు ఇందిరమ్మ ఇండ్లు పేద విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంట్, జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాలను ప్రారంభించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి చందనగిరి గోపాల్, యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్లు వెంగల వెంకన్న,మందాల లింబయ్య, అజీమ్ పాషా, ప్రభాకర్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్, అతికం శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాకాల వినయ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు వెంకటేష్ సీనియర్ నాయకులు షేక్ రషీద్, సదానందం, రాస రవి, అవధూత శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

చందుర్తి ఆగస్టు 2 ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్, రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ వైయస్, రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం, పేద ప్రజల అభ్యున్నతి కొరకు అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు, గోదావరి జలాలను మెట్ట ప్రాంతమైన సిరిసిల్లలో అన్ని ప్రాంతాలకు సాగునీటి ని అందించి ఈ ప్రాంతాలను సస్యశ్యామలం చేయడమే ధ్యేయంగా అనేక ప్రాజెక్టులకు, కాలువలకు అంకురార్పణ చేసింది వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చెంది మళ్ళీ కాంగ్రెస్ ప్రజా పాలనను కోరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ర్నుద్రగి మార్కెట్ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటి సభ్యులు నాగం కుమార్ నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం,ముస్కు ముకుంద రెడ్డి,న్యాత నవీన్,సంతపురి బాలు, ఇందూరి మధు, నాగిరెడ్డి, శ్రీనివాస్, చంటి ప్రసాద్,అజయ్, ఏగొలపు శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, ఆదిత్య రెడ్డి, దేవ స్వామి, దారం చంద్రం, పోతురాజు రవి, లక్ష్మణ్, లింగంపల్లి బాబు పొంచెట్టి తిరుపతి, లింగంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వంకు చందుర్తిలో బిఆర్ఎస్ నాయకుల నిరసన

చందుర్తి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:



కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని, తెలంగాణ ఉద్యమ నేత కేసిఆర్ ను రాజకీయంగా అనుకొదక్కోందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని బిఆర్ఎస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్య క్షులు మ్యాకల ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ లు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సిబిఐ అక్రమ కేసును ఖండిస్తూ చందుర్తి బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ధర్నా రాస్తారోకోతో, నిరసన కార్యక్రమం చేపట్టారు. చందుర్తిలోని అమరవీరుల స్థూపానికి టిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ హటావో కాళేశ్వరం బచావో అంటూ నినదిస్తూ రోడ్డుపై బైఠాయించి సుమారు అరగంట పాటు ధర్నా రాస్తారోకో చేపట్టారు. దీంతో వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. పోలీసుల జోక్యంతో ధర్నా విరమించారు. చందుర్తిలో బి ఆర్ ఎస్ ధర్నాతో కాంగ్రెస్,బీఆర్ఎస్ వర్గీల మధ్య కాస్త ఘర్షణ జరిగే పరిస్థితి ఏర్పడింది,ఈ కార్యక్రమంలో కేడి సి సి డైరెక్టర్ జలగం కిషన్ రావు, నాయకులు ఈర్లపల్లి రాజు, చిలుక పెంటయ్య, మరాటి మల్లిక్, ఏనుగుల శ్రీనివాస్, బైరగోని రమేష్, కుసుంబ జనార్ధన్, దప్పుల అశోక్, దుమ్ము అంజయ్య, ఎండి, ఇస్మాయిల్ కొండ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బీజేపీ స్టేట్ బాస్ కు ఘన స్వాగతం పలుకుదాం....భాధిత ప్రజానీకానికి భరోసా కలిగిద్దాం

**బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా పర్యటన కు మొదటిసారిగా విచ్చేస్తున్న తెలంగాణా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌రాంచందర్ ను కార్యకర్తలంతా కలిసి అంరంగ వైభవంగా స్వాగతిద్దామని కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుని స్వాగత ఏర్పాట్ల సందర్భంగా మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులతో మంగళవారం కొత్తపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం మొదటిసారిగా వస్తున్న సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతీ గ్రామానికి సంబందించిన బూత్ అధ్యక్షులు, కార్యదర్శి, సోషల్ మీడియా ఇంచార్జి



లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్న క్రమంలో తప్పకుండా హాజరుకాగలరని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో పదేళ్లు, కాంగ్రెస్ పాలనలో దాదాపు రెండేళ్ళుగా అవస్థలు పడుతున్నటువంటి ప్రజానీకానికి బీజేపీ భరోసా ఉంటుందనే విధంగా కార్యకర్తలు గ్రామాల్లో కృషి చేయాలని తెలిపారు. త్వరలో నిర్వహించబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో బీజేపీ జెండా ను ఎగురవేసే విధంగా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షుల పర్యటన లో ప్రజలను భాగస్వామ్యం చేయాలని కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో రేణికుంట టోల్ గెట్ దగ్గర అల్గునూర్ కూడలి వద్ద ఘనంగా స్వాగతించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. వాహనాలకు అంటించే స్టిక్కర్ లను విడుదల చేసారు. టోల్‌గేట్ దగ్గర ఏర్పాట్ల వసతులను పరిశీలించారు. ఈ సమావేశం లో కార్యక్రమాల ఇంచార్జి గుజ్జ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, మాజీ డిప్యుటీమేయర్ గుగ్గిళ్ల రమేష్, పుప్పాల రఘు, కరివేద మహిపాల్ రెడ్డి, సొల్లు అజయ్ వర్మ, మాజీ ఎంపిటీసి ఎడ్ల జోగిరెడ్డి, మండల నాయకులు బూట్ల శ్రీనివాస్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, గడ్డం అరుణ్, బోనాల మోహన్, కొయ్యడ శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వేల్పుల ఓదయ్య, రాజు యాదవ్, మధుకర్ రెడ్డి, మల్లారెడ్డి, ఈశ్వరాచారి, వెంకటేష్, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ప్రాంగణంలో టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ జన్మ దిన వేడుకలు

**మంథని, ప్రభాతవార్త:**



రాష్ట్ర బీసీసంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ సోదరుడు, హైకోర్టు సీనియర్ న్యాయవాది, టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ జన్మదిన వేడుకలను మంగళవారం హైకోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండే పొన్నం అశోక్ జన్మదినం సందర్భంగా ఆయనను శాలువాతో హైకోర్టు న్యాయవాదులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొన్నం రవీందర్, కొంగల మోహన్ గౌడ్, ఆలే నర్సింహా ఎస్. ఎస్. రావుతో పాటు మంథని కి చెందిన హైకోర్టు న్యాయవాది, లాయర్స్ ఇండియా ఆర్గనైజేషన్ రాష్ట్ర కన్వీనర్ ఇనుముల సత్యనారాయ ణపాల్గొన్నారు.

## కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**

**మంథని ప్రభాతవార్త:**



కొద్ది రోజులుగా ఎమ్మెల్సీ కవిత చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగు తుందనీ భావించిన పార్టీ అధిష్టానం కవిత ను పార్టీ నుండి సస్పెన్షన్ చేయటంపట్ల కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తు న్నట్లు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పేర్కొన్నారు. బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం అని ఆయన అన్నారు. తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని చెప్పారనీ కన్నకూతురు కంటే కూడా కష్టంలో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమ ని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. పార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైంద న్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు, ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఆయన అన్నారు.

## గణేషుని మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమం

**ముత్తారం, ప్రభాతవార్త.**

గణేష్ నవరాత్రుస్త్సవాల్లో భాగంగా ముత్తారం మండలం కేశనపల్లిలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేషుని మండపం వద్ద మంగళవారం మాజీ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ ఉప సర్పంచ్ తాత స్వప్న బాలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులున్నారు.

## ప్రజా బాంధవుడు దివంగత మాజీ సిఎం వైఎస్.రాజశేఖర్ రెడ్డి

**కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం**

**ముత్తారంలో వైఎస్ఆర్‌కు ఘన నివాళి**

**ముత్తారం, ప్రభాతవార్త:**



ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించి, చెరగని చిరునవ్వుతో పాలన అందించిన ప్రజా బాంధవుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ సిఎం వైఎస్ఆర్ అని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ సిఎం వైఎస్ఆర్ వర్ధంతిని ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో గల విగ్రహం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ సిఎం వైఎస్ఆర్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో ప్రస్తుత ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అప్పుడు ప్రభుత్వ విప్‌గా కొనసాగారని, ఆ సమయంలో టేలాండ్ ప్రాంతంగా ఉన్న ముత్తారం మండ లానికి శ్రీ పాద ఎల్లంపల్లి ద్వారా రెండు టీఎంసీల నీటిని శుక్రవారంపల్లి రిజర్వాయర్ ద్వారా కేటాయించి ముత్తారం మండలాన్ని సస్యశ్యామలం మార్చిన ఘన వారికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొలినేని బుచ్చంరావు, జాగిరి సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, కేశనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ కుమార్, గ్రామ శాఖల అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు సతీష్, వకులారాణి శంకర్, మల్యాల రాజయ్య, మాజీ వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, తాళ్లపల్లి కుమార్, రాపల్లి రాజయ్య, అంబటి చంద్రమోళి తదితరులున్నారు.

## ముత్తారంలో ఫొటో స్టూడియోల బంద్ విజయవంతం

**ముత్తారం, ప్రభాతవార్త:**

నిత్యవసర ధరలు, ముడి సరుకుల ధరలు పెరిగిన దృష్ట్యా కొత్త రేట్లను నిర్ణయిస్తూ ముత్తారం మండలంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఫొటో స్టూడియోల బంద్ విజయ వంతంగా జరిగింది. ఈ సందర్భంగా ముత్తారం పోలీస్ స్టేషన్ ఆవరణలో పెరిగిన రేట్లకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మధునయ్య, కానిస్టేబుల్స్ ప్రత్యూష, అనూషతో పాటు మండల వ్యవస్థాపక అధ్యక్షుడు అనుము వీరస్వామి, మండల అధ్యక్షుడు వైద్య రాజేందర్, ప్రధాన కార్యదర్శి తిర్రి శ్రీనివాస్, కోశాధికారి సముద్రాల రాజేందర్, సముద్రాల శంకర్, దేశిని రాజు, సతీష్, మని, సాయి, వెంగళరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## కాకతీయ హైస్కూల్లో ఘనంగా గణేష్ నిమజ్జనం

**మంథని రూరల్ ప్రభాతవార్త :**



మంథని పట్టణంలోని కాకతీయ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన గణనాధుడు 5 రోజుల పాటు ఘనంగా పూజలు అందుకుని సోమవారం గంగమ్మ ఒడికి చేరాడు. పాఠశాల విద్యార్థులకు లక్కీ కూపన్ ద్వారా బాల బాలికలకు వేరువేరుగా తల్లిదండ్రులు సమక్షంలో కూపన్ తీసి సైకిల్లు అందజేశారు. పాఠశాలలో నిర్వహించన లక్కీ కూపన్ లో బాలికలలో వేదశ్రీ 8 ఐఐటి, బాలుర లో రిషిక్ 8 తరగతి విద్యార్థులు సైకిల్ సాధించారు. పాఠశాలలో సుమారు 1000మందికి పైగా అన్నదానం నిర్వహించారు. గణనాధుని శోభాయాత్ర లో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు డప్పు చప్పుళ్ళ మధ్య ఆటపాటలతో కోలాటతో గణనాధుని గంగమ్మఒడికి చేర్చారు. శోభాయాత్ర పాఠశాల నుండి అంబేద్కర్ చౌక్ మీదగా శోభాయాత్ర నిర్వహించారు. శోభా యాత్ర చూడటానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పట్టణ ప్రజలు తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ గణనాధుని పండగ అంటే పిల్లలు చాలా ఇష్టం అని పాఠశాలలో 2019 వ సంవత్సరం నుండి గణనాధుని ఏర్పాటు చేస్తున్నాం ఇంకాముందు కూడా ఏర్పాటు తీసుకుంటాంఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రావణ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకుని 21 రకాల పాయసాలతో నివేదన

**భక్తుల ఆటపాటలు కోలాటాలతో సందడి**

**మంథని, ప్రభాతవార్త:**



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంథని పట్టణంలోని గాంధీచౌ గణేష్ ఉత్సవ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద గత రెండు రోజుల నుండి మహిళా భక్తులతో అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. గణేష్ ఉత్సవసమితి సభ్యురాలు రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈకార్యక్రమంలో మహిళా భక్తులు కోలాటాలు సామూహిక మంగళహారతులు విష్ణు సహస్రనామాలు, లలిత పారాయణం, సామూహిక భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఏడవ రోజు అయిన మంగళవారం వినాయకుడికి మహిళలు 21 రకాల వివిధ పాయసాలతో నివేదన సమర్పించారు, ఈ సందర్భంగా ఉత్సవ సమితి సభ్యురాలు రేపాల ఉమాదేవి మాట్లాడుతూ గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి వద్ద గత రెండు సంవత్సరాల నుండి మహిళా భక్తులతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగానే ఈ సంవత్సరం కూడా వినాయకుడు వద్ద పలు రకాల కార్యక్రమాలు మహిళా భక్తుల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు సాయంత్రం మహిళా భక్తులతో సామూహిక హారతి కార్యక్రమాలతో పాటు లలిత సహస్రనామాలు విష్ణు సహస్రనామాలు, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాలను మహిళా భక్తులు పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తున్నారని అదేవిధంగా వినాయక నిమజ్జనం పురస్కరించుకొని శుక్రవారం రోజు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# చిన్నపాటి కేసుల్లో రాజీమార్గమే ఉత్తమం

### -ధర్మపురి సివిల్ కోర్ట్ న్యాయమూర్తి జానకి

ధర్మపురి, ప్రభాతవార్త:



చిన్నపాటి కేసుల్లో కక్షిదారులు దీర్ఘకాలికంగా కోర్టుల చుట్టూ తిరగడం కంటే రాజీ మార్గంతో సమస్యలు పరిష్కరించుకోవడం ఉత్తమమని ధర్మపురి కోర్ట్ న్యాయమూర్తి జానకి అన్నారు. ఈనెల 13న దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, స్థానిక కోర్టులో వివిధ శాఖల అధికారులు, న్యాయవాదులతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు, సంబంధిత అధికారులు, న్యాయవాదులు సద్వినియోగం చుకోవాలని సూచించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలతో కక్షిదారులు, తమ కుటుంబ సభ్యులు జీవితాంతం కేసులతో దీర్ఘకాలం ఇబ్బందులు పడడం సమంజసం కాదని, వాటిని రాజీమార్గం ద్వారా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సైలు ఉదయ్ కుమార్, ఉమాసాగర్, సతీష్, ఆబ్కారి శాఖ సిఐ మహేందర్ సింగ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇమ్మడి శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

ఎండపల్లి, ప్రభాతవార్త:



కాలేశ్వరం ప్రాజెక్టు పైన కుట్రలు చేస్తూ కెసిఆర్ ని, బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేయాలని కాంగ్రెస్ పార్టీ కుటిల ప్రయత్నాన్ని తిప్పికొడుతూ, మండలంలోని రాజారాంపల్లి కూడలి వద్ద రహదారి పైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు, దీంతో ఇరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి అనంతరం వారు మాట్లాడుతూ, కాలేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేసి గడిచిన కొన్నీ నెలల నుండి, పదే పదే కాలేశ్వరం విషయం తీస్తూ ఎలాగైనా కేసీఆర్ ను దోషిగా నిలబెట్టాలని కక్షపూరితంగా వ్యవహరిస్తున్న రేవంత్ సర్కార్ ఇటీవల అసెంబ్లీలో సిబిఐ దర్యాప్తు జరుపుతామని చెప్పడం విడ్డూరంగా ఉందని గతంలో ఎన్నో ప్రభుత్వాలు పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టినప్పుడు వాటికి మరమ్మతులు రావడం సహజమేనని ఒకవేళ పిల్లర్లు కుంగి పోయినట్లయితే మరమ్మతులు చేయకుండా, కాలయాపన చేస్తూ కేసీఆర్ ని బిఆర్ఎస్ పార్టీని ఇబ్బందుల పాలు చేస్తూ, ఇది ప్రజా పాలన కాదని నియంతత్వ పాలనని బిఆర్ఎస్ పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ తీరును నిరసిస్తున్నామన్నారు, బిఆర్ఎస్ పార్టీ గొంతు నొక్కేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు,

# కాళేశ్వరం పై కుట్రను నిరసిస్తూ బిఆర్ఎస్ ధర్నా



గొల్లపల్లి, ప్రభాతవార్త :

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణను కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో మండల పరిషత్ ఆఫీసు వద్ద జగిత్యాల ధర్మారం రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్, కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన కాలేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలలో కెసిఆర్ పై విషపు బీజాలు నాటే ప్రయత్నం చేస్తుందని రైతుల భవిష్యత్ తరాల ఆశ కాలేశ్వరం ప్రాజెక్టు పిల్లరు కుంగకున్నా వాటిపై ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రయత్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడన్నారు. తెలంగాణకు వర ప్రధాని అయినా కాలేశ్వరాన్ని మూసివేసే కుట్ర జరుగుతుందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు కట్టడానికి అయిన ఖర్చు 93 వేల కోట్లు అయితే లక్ష కోట్ల అవినీతి జరిగిందని అనవసరపు వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిచే అవకాశం లేకపోవడంతో కుట్రపూరితంగా కాలేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ ఎంక్వయిరీ వేశారని కెసిఆర్ ను బద్నాం చేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి బిఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయటంతో పోలీసులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తోపులాట జరిగింది. ఈ కార్యక్రమంలో చెందోలి ఫాక్స్ చైర్మన్ గందే వెంకట మాధవ్ రావ్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ ఏఎంసి చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, మాజి సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు నేరెళ్ల గంగారెడ్డి, మాజీ సర్పంచ్ ఎరవేణి రమేష్, బిఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బలభక్తుల కిసాన్, బిఆర్ ఎస్ వి మండల అధ్యక్షులు ఆవారి చందు, కార్మిక శాఖ అధ్యక్షులు సామాల విరస్వామి, మాజీ ఏ ఎం సి వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, ఎడమల మల్లారెడ్డి, నాయకులు అలిశెట్టి రవి, మారం రాజశేఖర్, నల్ల శ్యామ్, తూర్పటి రవి, ఒరగంటి అశోక్ రావ్, చిరంజీవి, కొక్కుల భూమన్న, కడమండ వెంకటి, గోవిందుల జలపతి, కొక్కు అంజనేయులు, కూన రాజేందర్, నగేష్, కోమల్ల జలందర్, కలకోట సత్తన్న, కిరణ్, సల్లూరి శోభన్ గౌడ్, తిరుపతి, బోజనపు శ్రీనివాస్, సందేవేని సతీష్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

ధర్మపురి, ప్రభాతవార్త:



కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తుందంటూ, అందుకు నిరసనగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు జాతీయ రహదారిపై మంగళవారం ధర్నా చేస్తూ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బారాస నాయకులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి ప్రాజెక్టుపై అవినీతి జరిగిందంటూ తప్పుడు ఆరోపణలు చేయడమే కాకుండా, సిబిఐకి అప్పగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ పై రాస్తారో నిర్వహించగా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని సముదాయించి రాస్తారోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతికి కుంకుమ పూజలు

### -విఘ్నాలు తొలగించమని వినాయకుని వేడుకున్న భక్తులు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోటలో ఫ్రెండ్స్ గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో కొత్త రోడ్డు వద్ద గణపతి వద్ద ప్రధాన అర్చకులు ఆరుట్ల రంగాచార్యులు శాస్త్ర బద్ధ వేదమంత్రాల మధ్య ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది, ఈ పూజలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజ నిర్వహించారు, వినాయక చవితిని పురస్కరించుకొని గణేష్ విగ్రహం వద్ద కుంకుమ పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం గణేష్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతి సంవత్సరం కుంకుమ పూజ నిర్వహించి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు తొమ్మిది రోజుల తర్వాత నిమజ్జనం చేస్తామని తెలిపారు. అందరం కలిసి ఈ పండుగను ఆనందోత్సహాల మధ్య జరుపుకుంటామని తెలిపారు. జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ ప్రాంగణమంతా భక్తులతో మారు మోగింది, విఘ్నాలు తొలగించే వినాయకుని భక్తులు శ్రద్ధ తో, వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి

పెగడపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ తోట మల్లేశం ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెట్ల కిషన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తవుటు లావణ్య గంగాధర్, మాజీ ఎంపిటిసి కడారి తిరుపతి, మాజీ సింగల్ విండో చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మినారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చాట్ల ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ కొండం మధుసుధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల్ జనరల్ సెక్రటరీ ముదుగంటి పవన్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుంచె రాజేందర్ మాజీ సర్పంచ్ కొత్త శ్రీనివాస్, సీనియర్ నాయకులు గర్వాంద రమేష్ గౌడ్ ,పుల్కం జలపతి ,దీకొండ మహేందర్, నీరటి రాజ్ కుమార్, బొడ్డు రమేష్ ,మాడిశెట్టి లక్ష్మి నారాయణ, మొదుంపెల్లి మునిరాజ్ ,నీరటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



# సులభ పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలి



■జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

■ప్రతి విద్యార్థి అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి

■నర్మాల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలని, విద్యార్థులు అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండల పరిధిలోని నర్మాల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలోని అన్ని తరగతి గదులు, వంటగదిని స్వయంగా తిరిగి పరిశీలించారు.

**పాఠాలు బోధిస్తూ..ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి**

7,8,9,10 తరగతులలోని విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ పాఠాలను కలెక్టర్ బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు హిందీ టెక్స్ట్ బుక్ లోని పాఠ్యాంశాన్ని చదవలేకపోవడం గమనించి సంబంధిత టీచర్ పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. భవనం పైకప్పు లీకేజీ కాకుండా మరమ్మత్తు చేయించాలన్నారు. విద్యాలయం గదుల్లోకి దోమలు, పురుగులు, పాములు రాకుండా కిటికీలను రిపేర్, మెష్ లు ఏర్పాటు చేయించాలని, వాటర్ లీకేజీలు, బిల్డింగ్ మీద నీరు నిల్వకాకుండా రూఫ్ లీకేజీ మరమ్మత్తు (వాటర్ ప్రూఫ్పింగ్) చేయించాలని అధికారులకు సూచించారు. విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు.

**15 రోజుల్లో మళ్లీ వస్తా..**

ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు. 15 రోజుల్లో విద్యాలయానికి మళ్లీ వచ్చి, తనిఖీ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సృజన, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, నాయకులు హమీద్, కొమిరిశెట్టి తిరుపతి, పర్ష హనుమాన్లు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

■ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు

జరుగకుండా ముందస్తు ప్రణాళిక చర్యలు

■జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్

మెట్‌పల్లి/కోరుట్ల, ప్రభాతవార్త:

వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రణాళిక ప్రకారం పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మెటుపల్లి, కోరుట్ల పట్టణాల్లో ఈనెల 5,6 న జరిగే గణేష్ నిమజ్జన ప్రాంతాలైన వట్టివాగు, అంబేద్కర్ కాలనీ దగ్గర పెద్ద వాగు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పి అశోక్ కుమార్‌లు మంగళవారం పరిశీలించారు. గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి, నిమజ్జనం కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం..గణేష్ నిమజ్జనం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, అవసరమైన క్రేన్లను, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశాలపై పోలీసులు దృష్టి సారించాలని సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ లైటింగ్, మంచినీటి సౌకర్యం ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం జరిగే రోజుల్లో మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ కూడా విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం



చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్‌లో అవసరమైన రోడ్డు మరమ్మతుల పనులను వెంటనే పూర్తి చేయాలని, ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే విద్యుత్ వైర్లను సరిచేయాలని విద్యుత్ అధికారులకు తెలిపారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని, అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని, వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మెటుపల్లి, కోరుట్ల, ఆర్డీఓలు శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, డిఎస్పీ రాములు, మెటుపల్లి, కోరుట్ల తహసీల్దార్ లు నీత, కృష్ణ చైతన్య, మున్సిపల్ కమిషనర్ లు మోహన్, రవీందర్, నీటిపారుదల, విద్యుత్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు పరిరక్షించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని కలెక్టర్ పమేలా సత్పతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ పరిధిలోని 728 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ భూమికి పక్కాగా హద్దులు నిర్ణయించాలని, ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లోని అనధికార కట్టడాలను తొలగించాలన్నారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సర్వే ల్యాండ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో జిల్లా పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించి పక్కాగా హద్దులు నిర్ణయించాలని, రాతి కడీలు, సూచిక బోర్డులు చేసి ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ పరిశీలన: మానేరు రివర్ ఫ్రంట్ ను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. రివర్ ఫ్రంట్ నిర్మాణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు భూములు సేకరించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు ఉన్నారు.



## మానేరు రివర్ ఫ్రంట్
# భూసేకరణ వేగవంతం చేయాలి

▶కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణంలో భాగంగా నదికి ఇరువైపులా ఉన్న ప్రైవేటు వ్యక్తుల నుండి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ భూముల సర్వే నెంబర్లు, భూ సేకరణ విస్తీర్ణం తదితర అంశాలపై ఇరిగేషన్ రెవిన్యూ, అధికారులతో మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో చర్చించారు. సేకరణ ప్రక్రియ ఏ దశలో ఉందో అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ఈ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, ఆర్డీవో మహేశ్వర్, ఇరిగేషన్ డీఈలు వేణుగోపాల్, సంతోష్ పాల్గొన్నారు.

## భూ దరఖాస్తుల పరిష్కారం
# త్వరితగతిన పూర్తి చేయాలి

▶జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం కలెక్టర్ సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్ధం చేసి పెట్టుకోవాలని , ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అసైన్మెంట్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ బషీరుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ఈఓ ఆకస్మిక తనిఖీలు



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈవో ఎల్.రమాదేవి మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆలయంలోని పలు విభాగాల్లో తనిఖీలు చేపట్టారు. సెంట్రల్ గోదాం, లడ్డూ ప్రసాదం కౌంటర్, ప్రధాన బుకింగ్ కౌంటర్‌తోపాటు కల్యాణ కట్ట, నూతనంగా ఏర్పాటు చేసిన స్వామివారి నిత్య కల్యాణం, ఛండీ హోమం, సత్యనారాయణ వ్రతం నిర్వహించే ప్రదేశాలను, ఆలయ పరిసరాలు, పరిశుభ్రతను పరిశీలించారు. గోదాంలోని రికార్డులు, వస్తువులను సమగ్రంగా పరిశీలించి, ఈఓ రమాదేవి ఆలయ పరిపాలన సరళతా, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన మార్గదర్శకాలను చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కు జీవధార

### .కెసిఆర్ ను టచ్ చేస్తే ఊరుకోం



*తంగళ్ళపల్లి,(ప్రభాతవార్త)*

.కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి జీవధార అని,కెసిఆర్ ను టచ్ చేస్తే ఊరుకోం అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి బ్రిడ్జి వద్ద గులాబీ నేతలు ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ పై చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా ధర్నా చేయడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసికాళేశ్వరం ప్రాజెక్ట్ ను కెసిఆర్ పై అక్కస్సుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పిసిగోష్ కమిషన్ తో రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలకు పూనుకుందన్నారు.అసెంబ్లీలో కెసిఆర్ పై తప్పుడు నిందలు వేసి కాళేశ్వరం పై రేవంత్ రెడ్డి సిబిఐ ఎంక్వయిరీ కోరడం సిగ్గుచేట అన్నారు.ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనతో గోదావరి జిలాలను బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రకు తరలించే కుట్రను చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,ఫ్యాక్స్ చైర్మన్ లు బండి దేవదాస్,కోడూరు భాస్కర్, నాయకులు కోడి అంతయ్య,పడిగెల మానస రాజు,మిరాల భాస్కర్ యాదవ్,సింగిరెడ్డి రవీందర్ రెడ్డి,జక్కుల నాగరాజు,పబ్బతి విజయేందర్ రెడ్డి,మాట్ల మధు,వలకొండ వేణుగోపాలరావు,ఎసి రెడ్డి రెడ్డి రామ్ రెడ్డి,వెంకటరమణారెడ్డి,బండి దేవేందర్ యాదవ్,జవహర్ రెడ్డి,నవీన్ రావ్,అనిల్ రెడ్డి, అంకారపూ రవీందర్,గణప శివ జ్యోతి,ఘనప మదన్ రెడ్డి,జంగిటి అంజయ్య,మోతే మహేష్,సిలివేరి నర్సయ్య,బుస్స లింగం,కొత్త సంతోష్,కురుమ రాజయ్య,అడగట్ల భాస్కర్,సతీష్ రెడ్డి,రేగుల అనిల్,కృష్ణారెడ్డి,బండి జగన్,జగత్, అనిల్ గౌడ్,చెన్నవేణి రాములు,నల్గొండ ప్రవీణ్, కోడం సంధ్యారాణి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ..

# వినాయక మండపాల వద్ద అన్నప్రసాద కార్యక్రమం

*.తంగళ్ళపల్లి,(ప్రభాతవార్త)..*



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఓల్డ్ అడ్డా ఫ్రెండ్స్, కస్బె కట్కూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపాల వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.అన్న ప్రసాద్ కార్యక్రమానికి భక్తులు, వివిధ పార్టీల నాయకులు హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.తంగళ్ళపల్లి లో ఓల్డ్ అడ్డా ఫ్రెండ్స్ మండపం వద్ద హాజరైన ప్రముఖులకు కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఏగుర్ల కరుణాకర్ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు.ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో ఎస్ఐ ఉపేందర్ చారి,బొల్లి రామ్మోహన్,కోడి అంతయ్య,జూపల్లి వెంకట్ రావు,జూపల్లి రాజేశ్వర్ రావు,పొన్నం లక్ష్మణ్ గౌడ్, ఎగుమామిడి వెంకటరమణారెడ్డి,మచ్చ శ్రీనివాస్, బండి చైతన్య,బండి జగన్,మండపాల నిర్వాహకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*వలిగొండ సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):*

రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచి వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో గాదే జలంధర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,790 గ్రామపంచాయతీలో సుమారు 20వేల మంది ఉద్యోగులు, కార్మికులుగా పనిచేస్తున్నారని అన్నారు. జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, అదనపు పనికి అదనపు వేతనం చెల్లించాలని, మరణించిన కార్మికుల కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం మూడంచెల స్థానిక సంస్థలకు నిధులు, విధులు పూర్తిస్థాయిలో అన్ని ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని వెంటనే అమలుపరిచి గ్రీన్ చాలెంజ్ ద్వారా ప్రభుత్వమే నేరుగా 20 25 జనవరి నుండి వేతనాలను కార్మికుల అకౌంట్లో వేయాలని కోరారు. ప్రతి కార్మికునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# వైయస్ రాజశేఖర్ కి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు

*మోత్కూర్ సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)*

బడుగు , బలహీన వర్గాలకు ఆశాజ్యోతి, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యూత్ కాంగ్రెస్. మండల అధ్యక్షులు సందీప్ పిలుపునిచ్చారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎన్. ఎస్. యు. ఐ, యూత్ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హాయంలో పేదల సంక్షేమానికై ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్ మెంట్ తో పాటు రైతులకు ఉచిత కరెంట్, దేశంలో ఎక్కడలేని విధంగా 108 అంబులెన్స్ లు ప్రవేశపెట్టి పేదల సంక్షేమంపై నిరంతరం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. పేదల గుండెలలో చిరస్థాయిలో నిరంతరం కృషి చేసిన రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కారు పోతుల వెంకన్న గౌడ్, విలీగి, మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శి . బుషిపాక రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెమిడి సైదులు , బుశిపాక నర్సింహ్మా, ( జైపాల్ రెడ్డి ) మడిగే శేఖర్ , బుషిపాక నరేష్ , ఎం. డి. ఖలీల్, తొంట నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల బకాయి వేతనాలుచెల్లించాలని ధర్నా

*రామన్నపేట సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)*



గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం మండల ప్రధాన కార్యదర్శి నకరికంటి రాము మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు వెట్టి చాకిరి చేస్తున్నారని,చాలీచాలని జీతాలతో బతుకులు భారంగా మారాయని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానంతో గ్రామపంచాయతీ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 5 నెలలుగా జీతాలు లేక ఇబ్బంది కార్మికులు పడుతున్నారని, వారికి వెంటనే జీతాలు చెల్లించాలని,గ్రామపంచాయతీ కార్మికుల పేర్లు ఆన్లైన్లో లేని వారి పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలని,కారోబార్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు 51 జీవోలు రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని మల్టీపర్పస్ విధానాన్నికాకుండా రంగాలవారీగా విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 26వేల వేతనం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం మహిళా కన్వీనర్ మంచాల రేణుక, చిన్న లచ్చి, స్వామి, ఉప్పునూతల నరసింహ, బొడ్డు సాలయ్య, చిత్రకంటి శోభ, గాదే ముత్తమ్మ ,జిలక లక్ష్మమ్మ, ములకలపల్లి జయమ్మ ,మట్టి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైఎస్ వర్ధంతి

*గంభీరావుపేట, (ప్రభాతవార్త):*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో వైయస్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ, ఉచిత వైద్యం, 108 సేవలు, ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు రాజనర్సు, అక్కపల్లి బాలయ్య,శంకర్, గోపారి లక్ష్మీనారాయణ గౌడ్, రాజు గౌడ్, లచ్చయ్య, దేశెట్టి రాజశేఖర్, టేకుమల్ల ప్రవీణ్, ఎలక రాజులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం



*ఇల్లంతకుంట,(ప్రభాతవార్త)*

మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వేణు ఆధ్వర్యంలో బస్ స్టాండ్ ఆవరణలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన చేత కాక విమర్శలు చేయడం రేవంత్ రెడ్డి కి అలవాటుగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కేతిరెడ్డి వెంకట నరసింహారెడ్డి,ఉడతల వెంకన్న,గుడిసెల జితేందర్ గౌడ్,గుండ ముత్తన్న,బిల్లవేని పరుశురాం,కమటం రాములు, కొమురయ్య,ఎండి సాదుల్,బొల్లం వెంకటేష్, వోల్లాల రవి గౌడ్,ఆకుల శ్రీనివాస్,సావనపల్లి అనిల్ కుమార్,ర్యాగటి రమేష్,ఎండ్ర చందన్,శ్రీధర్,బాబు,పందుకు భాస్కర్,చిలువేరు సంతోష్ రెడ్డి,కూనబోయిన రఘు,బుర్ర బాలకిషన్,వడియాల సురేందర్ రెడ్డి,బొప్ప శీను, కుమార్ యాదవ్,పసుల బాలరాజ్ పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

*తంగళ్ళపల్లి,(ప్రభాతవార్త)*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మంగళవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి.మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ టోనీ ఆధ్వర్యంలో వైయస్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ప్రజలకు వైయస్ ఎంతో మేలు చేశారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ, ఉచిత వైద్యం, 108 సేవలు, ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,ఫ్యాక్స్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి,మండల నాయకులు మచ్చ శ్రీనివాస్,మునిగెల రాజు,జూపల్లి రాజేశ్వరరావు,చెన్నమనేని ప్రశాంత్,జలంధర్ రెడ్డి, సుద్దాల కర్ణాకర్,బండి పరశురాములు,ఆసాని సత్యనారాయణ రెడ్డి,సుద్దాల శ్రీనివాస్,రెడ్డి పరశురాములు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# వేపాకు సారముతో పంటకు మేలు

*ఇల్లంతకుంట,(ప్రభాతవార్త)*

మహాత్మా జ్యోతిరావు పూలే కరీంనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు కందికట్కూర్ గ్రామములో వేపాకు సారం తయారీపై మంగళవారం అద్భుతమైన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాజా వేపాకులను నీటిలో రాత్రంతా ముంచి,తరువాత దాన్ని వడకట్టి 2 రోజుల పాటు పాకేలా ఉంచి అందులో సబ్బు ద్రావణాన్ని కలిపి పత్తి మరియు వరి పొలాల్లో పిచికారి చేయాలని సూచించారు.సబ్బు ద్రావణం ఇది బాగా కలిసేలా చేసే సర్ఫాక్టెంట్గా పనిచేస్తుందన్నారు.జైవ కీటకనా శకంగా,బయోఫర్టిలైజర్ పనిచేస్తుందని తెలిపారు.ఈ ప్రదర్శనలో విద్యార్థులు నాగస్మృతి,హర్జ,స్నేహిత సంధోషి,ఆకాంక్ష, శరణ్య,సాయి ప్రియా ఉన్నారు.

## గ్రామ కార్యదర్శి పై విచారణ చేయాలి

జన సమితి జిల్లా అధ్యక్షుడు మోర గణేష్

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని మొలంగూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పై అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మోరె గణేష్ ఉన్నతాధికారులను కోరారు. మంగళవారం మండలంలోని మొలంగూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల ఎంపీడీవో, ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేసినట్లు గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడారు. మొలంగూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్, గ్రామంలో నూతన గృహ నిర్మాణం చేస్తున్న పట్టించుకోకుండ యజమానుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు, ఇండస్ట్రియల్ అనుమతులు పొందకుండ, సిమెంటు బ్రిక్స్ పరిశ్రమలు ఏర్పాటు చేసిన వారి వద్ద నుండి అనధికారికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో మొలంగూర్ గ్రామంలో చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన సర్వేలో గ్రామ ప్రజల నుండి తనకు అనేక సమస్యలు వచ్చాయని తెలిపారు. శ్రీనివాస్ గ్రామ సమస్యలను పట్టించుకోకుండా ధనార్జన ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నాడని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గోల్కొండ కృష్ణ ప్రసాద్, ఎంపీ ప్రభాకర్ కు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజల సమస్యలను దృష్టికి తీసుకుపోయి. కార్యదర్శి శ్రీనివాస్ పై శాఖ పరంగా చర్యలు తీసుకొని గ్రామ ప్రజలకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఎంపి ఓ ప్రభాకర్ సానుకూలంగా స్పందించి, శాఖ పరంగా విచారణ చేసి కార్యదర్శి శ్రీనివాస్ పై చర్యలు తీసుకొనుటకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపినట్లు గణేష్ చెప్పారు.

## కెసిఆర్ పై తప్పుడు ఆరోపణలు సరికాదు

శంకరపట్నం, ప్రభాతవార్త:



కాళేశ్వరం ప్రాజెక్టు పైన చేస్తున్న ఆరోపణలు సరికాదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి పైన మంగళవారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మైపాల్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కెసిఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తుందని అన్నారు. కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మైపాల్ మాట్లాడారు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు కక్ష సాధింపు రాజకీయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పి యు ఘోష్ కమిషన్ కాదు పిసిసి కమిషన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మాయి సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి

పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ
మండపాల నిర్వాహకులతో సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త:





ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా గణేష్ నిమజ్జన వేడుకలను జరుపుకోవాలని పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ అన్నారు. పెద్దపల్లిలోని ఎంబి గార్డెన్స్ లో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులతో ఎసిపి మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వొద్దన్నారు. నిమజ్జన సమయంలో ఏదైనా జరిగితే నిర్వాహకులదే బాధ్యతన్నారు. నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలన్నారు. పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్‌ను అనుసరించాలని, పోలీస్ వారికీ సహకరించాలని కోరారు. అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్, డిజేల వినియోగం పూర్తిగా నిషేధమని అన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం క్రమబద్ధంగా జరిగేలా ప్రత్యేక మార్గదర్శకాలు పాటించాలన్నారు. పోలీసులతో నిర్వాహకులు పరస్పర సహకారంతో కలిసి పని చేయాలని సూచించారు. ఎటువంటి మత సంబంధ విభేదాలు రాకుండా సోదరా భావంతో జరుపుకొని, ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ వారికి సహకరించాలని అన్నారు. పెద్దపల్లి సిఐ కె.ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు జె.లక్ష్మణ్ రావు, నరేష్‌లు పాల్గొన్నారు .

## పొలాలను సందర్శించిన వ్యవసాయాధికారి

గోదావరిఖని, ప్రభాతవార్త.



భారీ వర్షాలతో వరద ముంపునకు గురైన మల్యాపూర్ గ్రామంలోని పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి కె.ప్రకాష్, వ్యవసాయ విస్తరణ అధికారి కె.శ్రీకాంత్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక పంట నష్ట వివరాలను సమర్పించినట్లు పేర్కొన్నారు. అలాగే పంట నష్టం జరిగిన రైతుల వివరాలను క్షేత్ర స్థాయిలో నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. అధికారులు పొలాలకు వచ్చినప్పుడు రైతులు సహకరించాలని, పట్టా దారు, ఆధార్, బ్యాంకు అకౌంట్ వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## రైతుల అవసరాల మేరకు అందుబాటులో యూరియా

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రైతులందరికీ యూరియా అందేలా పటిష్ట కార్యాచరణ చేపట్టామని జూలపల్లి మండల వ్యవసాయ అధికారిణి టి.ప్రత్యూష ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి నుండి గ్రామాల వారీగా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని గత వానా కాలం కంటే అదనంగా ఈ వానా కాలానికి రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగిందని అవసరం మేరకు మన రైతులు తక్కువ మోతాదులో యూరియా వాడాలని వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత యూరియా పంటలకు వేస్తేనే లాభం అని లేదంటే వృధాగా నీటిలో కరిగిపోతుందని రైతులకు మళ్ళీ యూరియా కావాలంటే వెను వెంటనే తెప్పించి ఇస్తున్నామని పెద్ద రైతులు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించాలని ప్రస్తుతం అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని రైతుల తక్షణ అవసరాల మేరకే యూరియా అందుబాటులో ఉంటుందని జిల్లా కార్యాలయంను నిరంతరం సంప్రదిస్తూ మండలానికి అవసరమయ్యే యూరియా ఎప్పటికప్పుడు తెప్పిస్తున్నామని రైతులు ఎవరు ఆందోళన చెందవల్సిన అవసరం లేదని తెలియజేశారు.

## గుంత వద్ద నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని హనుమాన్ నగర్ వద్ద ప్రధాన రహదారిపై గుంత ఏర్పడిరదని బిజెపి ఎస్సీ మోర్చ జిల్లా నాయకులు మచ్చ విశ్వాస్ తెలిపారు. మంగళవారం గుంత వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న గణేష్ నిమజ్జన కార్యక్రమం ఉందని, ఈ క్రమంలో నిమజ్జనానికి వెళ్లే గణనాథులు ఇదే ప్రధాన రహదారి మీదుగా తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రమాదం ఏర్పడే అవకాశాలున్నాయని అన్నారు. మున్సిపల్ అధికారులు, సింగరేణి అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన గుంతను పూడ్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్, బంగారు సునీల్, బబ్బీ, సురేష్, ముకేష్, నీలపు శ్రీనివాస్, సురేష్ తదితరులున్నారు

## ఘనంగా దివంగత మాజీ సిఎం వైఎస్ఆర్ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ సిఎం వైఎస్ఆర్ వర్ధంతిని ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్‌రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదరబోయిన రవి కుమార్ హాజరై వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ తెలుగు రాష్ట్రాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా అభిమానించే ప్రజా నాయకుడు వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ప్రజా సమస్యలపై 1400 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ చేశారని, విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకు వచ్చారని అన్నారు. మహిళల కోసం స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశారని, జలయజ్ఞం పేరుతో రాష్ట్రానికి సాగు, తాగునీరు అందించారని అన్నారు. వైఎస్ఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ఈనాటికి ఎవరూ మరువలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## గణనాథునికి సింగరేణి డైరెక్టర్ ప్రత్యేక పూజలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 బంగ్లాస్ ఏరియాలోని అమ్మవారి గుడి వద్ద ఏర్పాటు చేసిన గణనాథునికి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి.సూర్యనారాయణ మాలతి, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ అనిత దంపతులు కుంకుమ పూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుని కృపాకటాక్షలు అందరిపై ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి మడత రమేష్, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.



## సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు ఘన సత్కారం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐ బ్యాంక్, ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. నేత్రదాన పక్షోత్స వాల సందర్భంగా వాసన్ ఐ బ్యాంక్ ప్రత్యేక అభినందన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ కే.శశిశ్రీ, జాతీయ అందత్వ నివారణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కళావతిబాయి పాల్గొన్నారు. సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, దేహ దానాలను ప్రోత్స హించేలా చేపడుతున్న సేవా కార్యక్రమాల తీరును అభినందించారు. వాసన్ ఐ బ్యాంక్ సీనియర్ మేనేజర్ అరవింద్ కుమార్, కార్నియా ట్రాన్స్ ప్లాంట్ సర్జన్స్ డాక్టర్ నయన తదితరులు సదాశయ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. అనంతరం నేత్రదానానికి సహకరించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, టెక్నికల్



సలహాదారులు దీటి వెంకటస్వామి, వైద్య సలహాదారులు డాక్టర్ జయశ్రీ, ప్రచార కార్యదర్శి కె.యస్.వాసు, కమాన్‌పూ ర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, హైదరాబాద్ ప్రతినిధి, దయాసాగర్ రావు, చంద్రప్రకాష్, వరంగల్ ఉమ్మడి జిల్లాల కో ఆర్డినేటర్ సిహెచ్.దళపతి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కె.శంకర్ రావు, పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమోళి, ఓదెల మండలం అధ్యక్షులు కోంద్ర వేణు, కార్యదర్శి క్యాతం మల్లేశం,సాయి, పాలకుర్తి మండలం అధ్యక్షులు పృథ్వీరాజ్, కార్యదర్శి సిహెచ్.కనకయ్యను ముఖ్య అతిథులచేతుల మీదుగా నిర్వాహకులు ప్రత్యేకంగా సత్కరించారు.

## 2వ రోజు ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**




గోదావరిఖని యూనివర్సిటీ పిజి కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం 2వ రోజు మంగళవారం కొనసాగింది. ఇందులో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు షీ టీమ్స్‌పై ఇన్‌ఛార్జి స్నేహలత అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై రామగుండం సిఐ కృష్ణమూర్తి అవగాహన కల్పించారు. అనంతరం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యాట ప్రసాద్, డాక్టర్ సాంబ శివరావు,డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ నరేష్, దామరకొండ శంకర్ తదితరులున్నారు.

## గణేష్ నిమజ్జనం కు డిజె సౌండ్స్ నిషేధం ఎస్సై రమేష్

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండల పరిధిలోని గ్రామాలలో గణేష్ నిమజ్జనం సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్‌ల వాడకంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు మంగళవారం పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని 18మంది డీజే ఆపరేటర్లను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, తహసీల్దార్ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారందరినీ బైండోవర్ చేసి, చట్టాన్ని అతిక్రమించే యత్నం చేసినా సహించబోమని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ఒక పవిత్రమైన మతపరమైన ఉత్సవం. ఈ సందర్భంలో డీజే సిస్టంల వాడకం అనవసర వాదప్రతివాదాలకు, గొడవలకు, అశాంతి పరిస్థితులకు దారితీసే అవకాశం ఉందని వివరించారు అందువల్ల మండల పరిధిలో ఎవరైనా డీజే యజమానులు సౌండ్ సిస్టంను అద్దెకివ్వడం గాని, వినియోగించడం గాని చేస్తే వారిపై చట్టప్రకారం కఠిన



చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా వెనుకాడకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు రాత్రింబగళ్లు కృషి చేస్తున్నారని అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఆపదలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలే తీసుకుంటున్నామని అదేవిధంగా గణపతి ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై రమేష్ ప్రజలను కోరారు.

## అధికారులకు క్వార్టర్ల కౌన్సిలింగ్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్జీ 2, 3, ఎఎల్‌పి, ఓసిపి 1 అధికారులకు ఎస్‌ఓటూజిఎం ఎం.రాముడు, డిజిఎం పర్సనల్ అరవింద్ రావు మంగళవారం క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో 27 క్వార్టర్లకు గాను 7 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, కౌన్సిలింగ్‌కి 5గురు హాజరయ్యారు. అందులో ముగ్గురు అధికారులలకు క్వార్టర్లు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, సెక్షన్ క్లర్క్ మమతా పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ లీగల్ సెల్ ౖచెర్మన్ పొన్నం అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర ౖచెర్మన్ పొన్నం అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలను రామగుండం నియోజక వర్గ లీగల్ సెల్ ౖచెర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గాంధీనగర్‌లోని ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ ఆశ్రమంలో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ హాజరై కేక్ కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ వరలక్ష్మి, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసు శ్రీనివాస్, ఏజీపీ ముష్కే రవికుమార్, సీనియర్ న్యాయవాది మహమ్మద్ ఉమర్, పాత అశోక్, కాదాసి శేఖర్, తాజుద్దీన్ బాబా, గొట్టే నరేష్, 36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్వల రంజిత్, డివిజన్ అధ్యక్షులు వంశీ తదితరులున్నారు .

## వినాయక నిమజ్జనాలు చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పద్మజ,తహసిల్దార్ స్వర్ణ ,ఎస్సై సనత్ కుమార్,ఎంపీఓ సూరి, పంచాయతీరాజ్ ఏఈ, గ్రామ పంచాయితీ కార్యదర్శులు,వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు.వినాయక నిమజ్జనాలు చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని,తగు సూచనలు, శానిటేషన్ వంటి వివిధ అంశాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వినాయక మండపాల నిర్వాహకులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గుంపులలోసీఎందిష్టిబొమ్మదహనంకి యత్నం

**అడ్డుకున్న ఎస్ఐ రమేష్**

**ఓదెల ,ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో మంగళవారం బిఆర్‌ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ,పోలీసులు సిబ్బందితో వచ్చి అడ్డుకున్నారు అనంతరం అరగంటసేపు రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై అబద్ధపు అసత్య ప్రచారాలు చేస్తూ కమిషన్ల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాళేశ్వరం కేసును సిబిఐ కి అప్పగించడానికి నిరసిస్తూ సీఎం దిష్టిబొమ్మ దహనం చేసే ప్రయత్నంలో ఎస్సై రమేష్ తన సిబ్బందితో వచ్చి భగ్నం చేశారని అదేవిధంగా రాష్ట్రంలో నెలకొన్నటువంటి ప్రధాన సమస్య రైతాంగానికి యూరియా కొరత వెంటనే తీర్చాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి,మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్,మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్లు ఆళ్ల రాజిరెడ్డి, తిప్పారపు చిరంజీవి,రాజుగౌడ్,శ్రీనివాస్, ఎల్లస్వామి,కొమురయ్య మాజీ ఎంపిటిసిలు జీల తిరుపతి, గట్టు శ్రీనివాస్, కిషన్ రెడ్డి నాయకులు సురేష్ గౌడ్,రాజు, శ్రీనివాస్,కుమార్, మధుసూదరెడ్డి,పర్శరాములు,రంజిత్,గడ్డం అజయ్, వినయ్, కుమారస్వామి, జీల రాజు,రాజ్ కుమార్,కిరణ్,సంపత్ తదితరులు పాల్గొన్నా రు .

## పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం లోని రూపు నారాయణ పేట పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు గా గజ్జెల్లి మొండయ్య,ఉపాధ్యక్షులుగా వేముల వీరేశం,కోశాధికారి గజ్జెల్లి రాజేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మొండయ్య మాట్లాడుతూ కుల కట్టుబాట్లు అనాదిగా కుల పెద్దమనుషులు నిర్ణయించిన దానికి కట్టుబడి ఉంటానని కుల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. మా గ్రామంలో కులం కట్టుబాట్లను యధావిధిగా నడిపిస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంకం రమేష్,గజ్జెల్లి సాయిలు,కుల సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది .

## శివాలయం గణపతి వద్ద కుంకుమ పూజలు

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండల కేంద్రం లోని శ్రీ పార్వతి శంభు లింగేశ్వర స్వామి, హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్స వాల సందర్భంగా మంగళవారం వినాయకుని మండపంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా కుంకుమ పూజ చేశారు అనంతరం అన్న ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీపతి మహేష్, చింతల పరశురాం, అప్పని తిరుపతి, కోటగిరి స్వామి, కోటగిరి కుమారస్వామి,పోతుగంటి శ్రీనివాస్, పోతుగంటి మహేష్, వెంకటేష్ ,భూసారపు అనిల్, బోగే శ్రీనివాస్ కాసారపు రాజు సూత్రాల నవీన్ కుమార్ మండల సదానందం శివాలయం యూత్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.